## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక



## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



సంపుటి : 02 సంచిక :107 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, శనివారం.08.03.2025 పేజీలు :8, వెల : రూ.4


## ఉచిత బస్సు పై షర్మిల విమర్శలు

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టడం, 2024 ఎన్నికల ముందు ఒక పెద్ద హామీగా నిలిచింది. అయితే, తాజాగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనతో ఈ పథకం అమలులో సంచలనాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా, మహిళలు తమ జిల్లాలోనే ఉచితంగా ప్రయాణించేందుకు అర్హులవుతారని ప్రభుత్వం పేర్కొంది. ఈ నిర్ణయం పై వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు చేసింది.

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం

ఏపీ ప్రభుత్వం ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం పథకం, మహిళలు తమ జిల్లాలోని ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు మాత్రమే అర్హులని స్పష్టం చేసింది. అంటే, ఇతర జిల్లాలకు ప్రయాణించాలనుకుంటే మహిళలు బస్సు టికెట్లు కొనాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంతో ఆర్థికంగా కష్టపడుతున్న ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు, అసంతృప్తి చెందుతున్నారు.

షర్మిల స్పందన

ఈ ప్రకటనతో షర్మిల ఎండగట్టిన తీరు ప్రతిసారీ విమర్శలకు గురైంది. ఆమె ఈ పథకాన్ని "మోసం"గా వ్యాఖ్యానించారు. షర్మిల ప్రకారం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే హామీ ఇచ్చి, ఓట్లు సాధించిన ప్రభుత్వం ఇప్పుడు "కండిషన్ అప్లై" అంటూ వెనక్కి తగ్గింది. ఆమె కూటమి ప్రభుత్వాన్ని "ఏరు దాటేంత వరకు ఓడ మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న" అంటూ ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతో పోల్చిన షర్మిల

షర్మిల, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులో ఉన్నట్లు పేర్కొంటూ, ఆ రాష్ట్రాల్లో ఉచిత ప్రయాణం పై వివరాలు చెప్పారు. "తెలంగాణ మరియు కర్ణాటకలో మహిళలు తమ రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణిస్తారు. వారికి ఆధార్ కార్డు చూపిస్తే చాలు, వారివద్ద ఉన్న టికెట్ అవసరం లేదు."

అనేక ఆరోపణలు

షర్మిల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ, "ప్రభుత్వం ఇప్పుడు 350 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఇవ్వడానికి ఇబ్బంది పడుతోంది" అన్నారు. అలాగే, "మహిళలకు భద్రత కల్పించడంలో కూడా లాభనష్టాలు చూసి నిర్ణయాలు తీసుకోవడాన్ని తప్పుపడుతున్నారు" అని ఆమె స్పష్టం చేశారు.

షర్మిలకు ఉచిత ప్రయాణం పై అభిప్రాయం

షర్మిల, తమ పార్టీ కాంగ్రెస్ ఈ ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని పూర్తి





స్థాయిలో రాష్ట్రం అంతటా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ పథకం కోసం ముందడుగు వేయాలని సూచించారు. ఆమె ట్విట్టర్ ద్వారా, "మహిళలకు భద్రత మరియు ఉచిత ప్రయాణం కల్పించే విషయంలో ప్రభుత్వం ఇంకా చర్యలు తీసుకోవడం లేదు. మహిళల తరపున దీనిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం" అంటూ వాస్తవాలను ప్రజలకు తెలియజేశారు.

ప్రభుత్వ పరంగా

ప్రభుత్వం పక్షాన, "పథకాన్ని అమలు చేయాలనే ఉద్దేశంతోనే కొన్ని నిబంధనలను పెడుతున్నాం" అని స్పష్టం చేయబడింది. కానీ షర్మిల సూచించినట్లుగా, మొదటి విడతలోనే ఈ పథకాన్ని రాష్ట్రం మొత్తానికి అమలు చేసే స్థితిలో లేదని ప్రభుత్వం వ్యాఖ్యానించింది.

వైసీపీ, షర్మిల వివాదం

ఈ అంశంపై వైసీపీ నాయకులు, ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ, పథకంలో మార్పులు అవసరమని అన్నారు. వారి ప్రకారం, ఇది మొదటి దశ మాత్రమే మరియు మిగతా దశలలో మార్పులు చేయబడతాయి.

ప్రభుత్వం పై ఎత్తుగడ

ప్రభుత్వం ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టడం, కొన్నిసార్లు అవి అమలులో ఎలాంటి ఆటంకాలను ఎదుర్కొంటాయో అన్నదాని గురించి వాస్తవాలను అంగీకరించాలనిపిస్తుంది. ఒకవేళ ప్రభుత్వం తన హామీలను పూర్తిగా అమలు చేయకపోతే, ప్రజల్లో అవిశ్వాసం పెరిగిపోతుంది.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు నామినేషన్ దాఖలు

అమరావతి, పలనాడు జ్యోతి : జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, టీడీపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బలపరిచారు. రిటర్నింగ్ అధికారిణి వనితారాణికి నాగబాబు నామపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, అలాగే నామినేషన్‌ను బలపరిచిన లోకేష్, మనోహర్‌కు నాగబాబు ధన్యవాదాలు తెలిపారు.

ఐదు స్థానాల్లో ఒక అభ్యర్థిగా నాగబాబు పేరు ఖరారు

ఎమ్మెల్యేల కోటాలో నిర్వహించే



ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా నాగబాబు పేరును పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ ఖరారు చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న నాగబాబును ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేయాలని సమాచారం అందించారు. ఇందులో భాగంగా నిన్న నాగబాబుతో నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయించుకున్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మొత్తం ఐదు స్థానాల్లో ఒక అభ్యర్థిగా నాగబాబు పేరు ఖరారైన విషయం తెలిసిందే. కాగా, ముందుగా నాగబాబును రాజ్యసభకు పంపిస్తారంటూ వార్తలు వచ్చాయి. విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో నాగబాబును పంపించాలని అనుకున్నప్పటికీ ఆ స్థానాన్ని ఖాళీ చేయించింది బీజేపీ కాబట్టి ఆ స్థానాన్ని కమలం పార్టీకి వదలాలి అనే సూచనలు కూడా వచ్చాయి.

## విద్యుత్ చార్జీలపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి, పలనాడు జ్యోతి : గత ఐదేళ్లలో విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపణలు చేశారు. వైసీపీ నాయకులు పెంచిన విద్యుత్ చార్జీలపై వాళ్లే ధర్నాలు చేసి, ప్రశ్నలు అడుగుతున్నారని అన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించిన పలు విషయాల గురించి అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. 2022-23,2023-24 సంవత్సరాలకు గానూ వైసీపీ ప్రభుత్వం రూ.15 వేల కోట్లు భారం మోపిందని చెప్పారు. 2014-19 వరకు టీడీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. మిగులు విద్యుత్‌తో రాష్ట్రాన్ని తమ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వానికి అప్పగించామని తెలిపారు. జగన్ అనాలోచిత చర్యలతో నాడు 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి భారం మోపారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధ్వజమెత్తారు.

వారిని తరిమి కొట్టారు..

రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను కూడా వైసీపీ నాయకులు తరిమి కొట్టారని మండిపడ్డారు. గత టీడీపీ హయాంలో 8 గిగావాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేశామని తెలిపారు. అధిక



ధరలకు విద్యుత్ కొనుగోళ్లకు రూ.10 వేల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్ కొనుగోళ్లు భారీగా తగ్గాయన్నారు. జెన్‌కో నుంచి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ... విద్యుత్ కొనుగోళ్లకు చెక్ పెడుతున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా విద్యుత్ చార్జీలను పెంచబోదని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అసెంబ్లీ, శాసన మండలిలో వైసీపీ నాయకులు ప్రశ్నలు అడుగుతున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

## ఏపీ మంత్రివర్గ సమావేశం - కీలక నిర్ణయాలివే

అమరావతి, పలనాడు జ్యోతి : సచివాలయంలో ముగిసిన మంత్రివర్గ సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణపై ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతిపాదనలకు ఆమోదం డీపీవోలు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పులపై కేబినెట్ నిర్ణయం పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్‌లో మార్పులకు నిర్ణయం ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు ఆమోదం కుప్పం నియోజకవర్గంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనకు ఆమోదంల సీతంపేటలో ఎంఎస్ఎంఈ పార్కుకు ఉచిత భూకేటాయింపునకు ఆమోదంల రాజమండ్రిలో వ్యవసాయ కళాశాలకు ఉచిత భూకేటాయింపు ప్రతిపాదనకు ఆమోదం రాజమండ్రి పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల కేటాయింపునకు ఆమోదం మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 షాపుల కేటాయింపునకు ఆమోదం 2024-29 టూరిజం



ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం

## అడవిదారుల నుంచి అగ్రపథంలోకి

**కామ్రేడ్ సీతక్క!**
**పోరాటంలో.. పరిపాలనలో మొండిఘటం**
**ఓపెన్ బుక్ సీతక్క జీవితం**
**ఈ తరానికి స్ఫూర్తిదాయం**
**అడవి బిడ్డగా మొదలైన ప్రస్థానం**
**అడవి నుంచి అడవిలోకి పయనం**
**జైల్లోనే అక్షరమై మొలకెత్తిన అంకురం**
**ఉన్నత చదువుల దిశగా పయనం**
**జన జీవనం నుంచి ప్రజా ప్రభుత్వంలోకి**
**పవర్ ఫుల్ లీడర్ మంత్రి సీతక్క**

హైదరాబాద్,పలనాడు జ్యోతి : ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం.. తెలంగాణ నలుమూలలా కాళ్లకు చక్రాలు కట్టుకుని సమస్య ఏమున్నా వాలిపోయే జననేతగా అక్క పేరుప్రతిష్ఠలు మారుమోగేలా సీతక్క ఎదిగారు. ప్రతిపక్షంలో ఉన్నా అధికారపక్షంలో ఉన్నా సీతక్క సీతక్కే అంటారు ప్రజలు! ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేసే సిసలైన ఉక్కు మహిళగా సీతక్క పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది.



కార్యసాధకురాలిగా, చిత్తశుద్ధితో మెరుగైన పాలనా దక్షతను ప్రదర్శిస్తున్న ఆమె ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం ఆమె గొప్పతనాన్ని చెబుతుంది. అధికారులైనా, ప్రజలైనా అక్కా అంటే చాలు తక్షణం స్పందించే గుణం ఉన్న మహిళా నేతగా రాజకీయాల్లో రాణిస్తున్నారు. క్షణం తీరిక లేని ప్రజా జీవితంలో కూడా నిత్య విద్యార్థిగా ఏదో ఒక కోర్సు చేస్తూ అందరిని ఆశ్చర్యపరిచే సీతక్క వ్యక్తిగత జీవితమంతా పోరాటాలమయం. సమస్యలకు వెన్ను చూపకుండా వాటిపై పోరాడే సామాన్య మహిళ సీతక్క!

## వైసీపీ పాకిస్థాన్.. కూటమి ఇండియా.. జనసేన నేతల ఫైర్

అమరావతి, పలనాడు జ్యోతి : జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై జనసేన నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, జనసేన నేత బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ... సత్తెనపల్లి ఇంచార్జి కూడా కానీ అంబటి రాంబాబు నిన్న పవన్‌పై మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వైసీపీ పాకిస్థాన్ లాంటిదని.. కూటమి ఇండియా లాంటిదంటూ వ్యాఖ్యలు చేశారు. 2019 నుంచి 2024 వరకు 5 సంవత్సరాలు రాష్ట్రం చీకటిలో ఉందన్నారు.

జగన్ పుట్టగానే ఎంపీ గానో ఎమ్మెల్యే గానో పుట్టలేదని.. తండ్రి పదవి అడ్డంపెట్టుకుని అక్రమ ఆస్తుల సంపాదించింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు. బియ్యం దొంగలంతా వైసీపీలోనే ఉన్నారన్నారు. చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ రంగనాథ్ రాజు, పేర్ని నాని బియ్యం దొంగలు కాదా అని ప్రశ్నించారు. నాదెండ్ల మనోహర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అక్రమ బియ్యం రవాణాని అరికట్టారన్నారు. 'నువ్వు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసావ్.. దయా ఫాంవాల్ అంటే ఏంటో తెలియదు నీకు" అంటూ అంబటి ప్రశ్నించారు.

కోట్లాది మంది రైతుల కుటుంబాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండగా నిలిచారన్నారు. జగన్ సొంత నియోజకవర్గంలో కూడా రైతులకు బాసటగా పవన్ కళ్యాణ్ నిలిచారని తెలిపారు. వైసీపీలాగా ప్రతిసారి ఎన్నికలకు ఒక స్టంట్ చేసే అలవాటు తమకు లేదన్నారు. కోడి కత్తి, గులాకారాయి, బాబాయి హత్యని అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చింది జగన్ అంటూ దుయ్యబట్టారు. ఋషికొండలో ప్యాలెస్ ఎందుకు కట్టారని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ ఆస్తులెంత.. లేనప్పుడు ఆస్తులెంత అని నిలదీశారు. గత 5 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కూడా ఏ రోజు చెప్పలేదని మండిపడ్డారు. అధికారం ఇచ్చిన వారికి సేవ చేయడం మన బాధ్యత అని చెప్పుకొచ్చారు. జగన్ రాష్ట్రానికి, ఆయన నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు వైసీపీ ప్రారంభించిందని అన్నారు. హౌస్‌కు వచ్చి ప్రజాసమస్యలపై




మాట్లాడాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.

వైసీపీ నాయకులు మాట్లాడదల్చుకుంటే రాజకీయంగా మాట్లాడాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. వైసీపీ ఉన్న 5 సంవత్సరాలు ఎన్ని పరిశ్రమలు తెచ్చారని.. ఈ ఆరు నెలల్లోనే లోకేష్ ఎన్ని తెచ్చారు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని తయారుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం, అమరావతి విషయంలో తాము ఇచ్చిన హామీలు నిలుపుకుంటామని స్పష్టం చేశారు. అంబటి మీడియా ముఖంగా ఇష్టానుసారం మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. కోట్లాది రూపాయలు పవన్ కళ్యాణ్ రైతులు కోసం సొంత డబ్బులు ఇచ్చారని... వైసీపీ ప్రజల సొమ్మును దిగమింగారంటూ వ్యాఖ్యలు చేశారు. సీబీఎన్, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. 'మీరు సభకు రావాలి సమస్యలపై మాట్లాడాలి. బయట ప్రెస్‌మీట్ పెట్టి ఇష్టానుసారం మాట్లాడడం సరికాదు. వైసీపీ లీడర్లు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హెచ్చరించారు.

## పోసానికి కస్టడీ పొడిగింపు

అమరావతి, పలనాడు జ్యోతి : వైసీపీ మాజీ నేత, నటుడు పోసాని కృష్ణమురళి కి బిగ్ షాక్ తగిలింది. రెండు రోజులు పాటు పోలీస్ కస్టడీకి ఇస్తూ నరసరావుపేట కోర్టు అనుమతించింది. ఈ మేరకు పోసానికి రేపు, ఎల్లుండి పోలీసులు విచారించనున్నారు. పోసాని కోరితే లాయర్ సమక్షంలో విచారణ చేయాలని సూచించింది. పోసాని బెయిల్ పిటిషన్‌పై విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

కాగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పోసాని కృష్ణమురళిపై నరసరావుపేట టుటౌన్ లో కేసు నమోదు అయింది. ఈ కేసులో ఇప్పటికే పోసానిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే మరింత విచారణ చేయాలని, ఈ మేరకు పోసానిని ఐదు రోజులు పాటు కస్టడికి ఇవ్వాలని కోర్టును పోలీసులు అభ్యర్థించారు. ఈ మేరకు పోసానిని కస్టడీకి ఇస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.



ఓబులవారిపల్లె కేసులో బెయిల్

సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు అయింది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్స్టేషన్లో నమోదైన కేసులో పోసానికి బెయిల్ మంజూరు చేస్తూ కడప మొబైల్ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. పోసాని కస్టడీ పిటిషన్ను కోర్టు డిస్మిస్ చేసింది. గత నెల 27న పోసానిని ఓబులవారిపల్లె పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.

## ఇనుప ఖనిజ గనిలో పేలిన ఐఇడి.. ఒకరు మృతి

నారాయణ్‌పూర్ : పలనాడు జ్యోతి: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లాలో ఇనుప ఖనిజ మైనింగ్ వద్ద ఐఇడి పేలడంతో ఒక కార్మికుడు మరణించాడు. మరో కార్మికుడు గాయపడినట్లు పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. రాయ్‌పూర్ నుండి సుమారు 350 కి.మీ దూరంలో ఉన్న చోటేడోంగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆమ్దాయి ఘాటి ఇనుప ఖనిజం గనిలో శనివారం ఉదయం 10.45 గంటల సమయంలో పేలుడు జరిగిందని ఒక అధికారి తెలిపారు. ఇద్దరు కార్మికులు ప్రమాదవశాత్తు ఐఇడిని తాకడంతో పేలుడు జరిగిందని అన్నారు. ఈ ప్రాంతంలో కార్మికులు విశ్రాంతి తీసుకుంటారని చెప్పారు. గాయపడిన ఇద్దరు కార్మికులను ఆస్పత్రికి తరలిస్తుండగా, ఒకరు మరణించారని అన్నారు. ఆ ప్రాంతంలో గాలింపుచర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. గత నెల 5వ తేదీన జరిగిన ఇదే తరహా ఘటనలో ఒక కార్మికుడు గాయపడిన సంగతి తెలిసిందే.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక

శనివారం.08.03.2025

# గుడారాల పండుగ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



అమరావతి పలనాడు జ్యోతి అమరావతి,మండలంలోని లేమల్లె గ్రామంలో జరుగుతున్న 48వ గుడారాల పండుగ మహోత్సవంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఇశ్రాయేలు ప్రజలు ఎడారిలో ప్రయాణించిన రోజులలో గుడారాలలో నివసిస్తూ దేవుని తలంపును అనుసరించారని దానిని ప్రజలకు తెలియజేస్తూ గుడారాల పండుగను నిర్వహించడం అభినందనీయమన్న ఎమ్మెల్యేఅన్నారు లక్షల మంది హాజరయ్యే గుడారాల పండుగను ఈ సంవత్సరం లేమల్లె గ్రామంలో నిర్వహించడం ఆనందదాయకం అన్నారు.

# పి4 ట్రైనింగ్ శిక్షణ తరగతులు



పలనాడుజ్యోతి మార్చి7 ముమ్మిడివరం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం నందు పి 4 సర్వే నిమిత్తం అందరు పంచాయతీ కార్యదర్శి లకు మరియు అందరు సచివాలయం సిబ్బంది కి ట్రైనింగ్ శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగినది. శిక్షణ తరగతులు మండల పరిషత్ అభి వృద్ధి అధికారితాడి శ్రీ వేంకటా చార్య , మండల తహశీల్దార్ యం.సుబ్బ లక్ష్మి, ఏఎస్ఓ కే ఎల్ ఎన్ శాస్త్రి ట్రైనింగ్ శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగింది. ఈ సర్వే ముఖ్య ఉద్దేశ్యం "ప్రభుత్వ ప్రాజెక్టు ల ద్వారా అవసరమైన కుటుంబాలకు ప్రైవేట్ రంగ సహాయాన్ని అందించడమే లక్ష్యం గా . పేర్కొన్నారు

# వరి ధాన్యం గిట్టుబాటు ధర కోసం అవగాహన సదస్సు



కావలి (పలనాడు జ్యోతి)మార్చి 7 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం చెన్నూరు గ్రామం లోని కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పరిషత్ సిఇఓ మోహన్‌రావు, , తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి పరిశీలించి గ్రామసభ ను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరను రైతులకు కల్పించాలనేఉద్దేశం తో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొనుగోలు కేంద్రం లో విక్రయించినధాన్యం నగదును 24 గంటలలో రైతుల ఖాతాలలో జమ చేస్తారని తెలిపారు. మండలం లోని అన్ని సచివాలయాల పరిధిలో గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని మండల వ్యవసాయాధికారి తెలిపారుఏఓ అబ్దుల్ రహీమ్,తహశీల్దార్ కృష్ణ, ఎం పి డి ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రసన్న వేంకటేశ్వర స్వామినీ దర్శించిన బీద కుటుంబ నూతన వధూవరులు



కావలి (పలనాడు జ్యోతి ) మార్చి 7 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో వున్న ప్రత్యక్ష కలియుగ దైవం కొండబిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించిన బీద రవిచంద్ర జ్యోతిల కొడుకు కోడలు,నూతనంగా వివాహం చేసుకున్న సందర్భంగా దంపతులు స్వామి వారి దర్శనార్థం కొండబిట్రగుంటకు విచ్చేసిన సందర్భంగా ఆలయ అధికారులు,స్వాములు ధంపతలుకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు,ఈ కార్యక్రమములో బీద కుటుంబీకులు పలువురు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీ




తెనాలి( పల్నాడు జ్యోతి )7, కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రాజా విజయోత్సవ ర్యాలీ, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ రికార్డు మెజారిటీతో కృష్ణ గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా గెలుపొందిన తర్వాత మొదటిసారి తెనాలి వస్తున్న సందర్భంగా రేపు 8.3.24, తెనాలి మండలం సంఘం జాగర్లమూడి నుండి ఎన్వీఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహిస్తారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025 వారోత్సవాలలో భాగంగా మహిళల గౌరవాన్ని పెంపొందించే చిత్రాలు ప్రదర్శన-జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్ ఐ పి ఎస్



నెల్లూరు( పలనాడు జ్యోతి )మార్చి 7 కొనసాగుతున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి యొక్క ఉత్తర్వులు నేపథ్యంలో మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా జిల్లా యస్.పి. గారి ఆదేశాల మేరకు, ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ .సౌజన్య , టౌన్ డి.ఎస్.పి సింధు ప్రియ అధ్వర్యంలో దాదాపు 200 మంది స్కూల్ విద్యార్థులతో పలు చిత్రాలు ప్రదర్శించారు. ప్రజా సేవ, పోలీస్ శాఖ పట్ల మక్కువ, మహిళల గౌరవాన్ని, అభ్యున్నతిని పెంపొందించే పలు ప్రేరణ కలిగించే సినిమాలను ప్రదర్శించారు ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని, స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, అనాథరైస్డ్ యాప్స్ మరియు మొబైల్స్ లో వచ్చే లింకులు నొక్క వద్దని అవగాహన కల్పించారు స్వీయ రక్షణ మెళకువలు, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు సూచనలు...నూతన చట్టాల పై అవగాహన... బాల్య వివాహాలు, పోలీస్ హెల్ప్ లైన్ , డయల్ 100/ 112 , ఉమెన్స్ సేఫ్టీ యాప్ గురించి మహిళలకు అవగాహన కల్పించిన పోలీసులు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య టౌన్ డి.ఎస్.పి సింధు ప్రియ ఉమెన్ పిఎస్ సి ఐ సుబ్బారావు, డీటీసీ సి ఐ నాగేశ్వరమ్మ ఇతర పాఠశాల, కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# లార్వా సర్వే ఫేవర్ సర్వే కార్యక్రమం




కావలి (పలనాడు జ్యోతి) మార్చి 7 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తి మండలం తురిమెర్ల ఈ రోజు 07.03.2025న ఫ్రై డే డ్రై డే లో భాగంగా దగదర్తి మండలం తురిమెర్ల పీ హెచ్ సి పరిధిలోని మనుబోలుపాడు గ్రామంలో లార్వా సర్వే మరియు ఫీవర్ సర్వే ప్రక్రియను నెల్లూరు జిల్లా మలేరియా అధికారిణి ఈ హుస్సేనమ్మగారు పర్యవేక్షించారు. ముందుగా ఆయుష్మాన్ హోమియో మరియు వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు. స్థానిక ప్రజలకు కీటక జనిత మరియు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్లాస్టిక్ వ్యర్థ వస్తువులు, నీటి నిల్వలు లేకుండా చేయాలని చెప్పారు. ఇండ్లలోని రిఫ్రిజిరేటర్ మరియు కూలర్స్ లోని నీటిని 3రోజుల కొకసారి శుభ్రం చేసుకోవాలి అని సూచించారు. చుట్టు ప్రక్కల కొన్ని గృహాలలో లార్వా సర్వే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరుజిల్లా మలేరియా అధికారిణి ఈ. హుస్సెనమ్మ తో పాటు తురిమెర్ల పీ హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ఏడుకొండలు, హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ కోవూరు సబ్ యూనిట్ ఆఫీసర్ నాగరాజు, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మామిడి తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి



కావలి (పలనాడు జ్యోతి)మార్చి 7 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి రూరల్ మండల పరిధిలోని జువ్వగుంట పాలెం గ్రామం లో ఉన్న మామిడి పంటలను శుక్రవారం ఉద్యాన అధికారి యం సుధమయి పరిశీలించారు అనంతరం నల్ల తామర, పురుగు తేనే, మంచు పురుగు తోటలకు పట్టడాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువగా రసాయన ఎరువులు పిచికారీ చేయడం వలన వీటి ఉధృతి ఎక్కువ అవుతుంది అని అన్నారు. ఈ పురుగులను తొలి దశలోనే నియంత్రించకపోతే దిగుబడి తగ్గుతుంది అన్నారు. నల్ల తామర పురుగులు నియంత్రణకు కానుగ సోపు 7.5 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. లీటర్ నీటికి అజాడిరాక్టిన్ 3000 పి పి ఎం ను 3 ఎంఎల్ కలిపి పిచికారీ చేయాలి అని నీలం మరియు పసుపు జిగురు అట్టలు చెట్టుకు కనీసం ఒక అట్ట అమర్చడం వలన తెల్లదోమ మరియు తామర పురుగు యొక్క ఉధృతిని తగ్గిస్తాయి అని తెలిపారు. తామర పురుగు నివారణకు లీటర్ నీటి కి థయామెథాక్సామ్ 25 % 0.5 మి. లీ లేదా ఫిప్రోనిల్ 1.5-2 గ్రా లేదా స్పినోసాడ్ 0.3 లేదా అసెటామాప్రిడ్ 0.2 - 0.3 మి. లీ మార్చి మార్చి పిచికారి చేయాలి అని అన్నారు. తేనే మంచు పురుగు నివారణ కు ఒక లీటర్ నీటికి క్లోరో పైరిఫోస్ 2 ఎం ఎల్ లేదా బుప్రొఫెజిన్ 2 ఎం ల్ లేదా పిమెట్రోజైన్ 0.6 ఎం ఎల్ చొప్పున కలిపి పిచికారీ చేయాలి అని ఈ సందర్భంగా మామిడి పంట సాగు చేసే రైతులకు వివరించారు.

# అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు గ్రాట్యుటీ పెంపు

పోలవరం/ మార్చి 7,(పలనాడు జ్యోతి ప్రతినిధి) :రాష్ట్రంలోని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 62 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి గ్రాట్యుటీ పెంచి చెల్లించాలని నిర్ణయించింది. అంగన్వాడీ మెయిన్, మినీ వర్కర్లకు రూ. లక్ష, హెల్పర్లకు రూ.40 వేల చొప్పున సర్వీసు ముగింపులో ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రేపు ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగే మహిళా దినోత్సవ సభలో సిఎం చంద్రబాబు ప్రకటన చేయనున్నారు.

# అన్నదాతలకు అండగా రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కోసం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



కొడవలూరు (పలనాడు జ్యోతి) మార్చి 7 శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం రాజుపాలెం గ్రామంలో శుక్రవారం జరిగినటువంటి పత్రిక విలేకర్ల సమావేశంలో నార్త్ రాజుపాలెం మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతి మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు మాజీ శాసనసభ్యులు ప్రస్తుత వైఎస్ఆర్సిపి జిల్లా ఇంచార్జ్ నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ( 10-03-2025 ) నాడు అన్నదాతలకు అండగా వైయస్సార్ జెండా అని నినాదం మరియు కార్యక్రమం, రైతులు పండించిన పంటకు సరిపడ ధరలు కేటాయింపు విషయంలో విడవలూరు మండలం విడవలూరులో నిరసన ర్యాలీ ఏర్పాటు చేసి తద్వారా అక్కడున్న తాసిల్దార్ కి ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి దగా మోసాల గురించి వినతి పత్రం అందించడం జరుగుతుంది.. దాని గురించి చర్చించడం కోసం ఇక్కడ జిల్లాలోని ముఖ్య వ్యక్తులు ఈ ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది.. సోమవారం నాడు ఉదయం తొమ్మిది గంటలకు విడవలూరు మండలంలోని అంకమ్మ దేవస్థానం నుండి బయలుదేరి తహసిల్దార్ కార్యాలయం వరకు పెద్ద ర్యాలీగా వెళ్ళి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తహసిల్దార్ కు వినతిపత్రం అందించడం జరుగుతుంది.. ఈ కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేస్తున్నాము అనే మాటతో ఇటువంటి విధంగా అన్యాయం చేస్తుందో అన్న విషయాలను శ్రద్ధగా మరియు స్పష్టంగా రాసి మరియు వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందించడం జరుగుతుంది .. మరియు తహసిల్దార్ చంద్రశేఖర్ కూడా మా యందున ఉన్న రైతులు యొక్క సమస్యలను ఉంచిన వినతి పత్రంలో ఉన్న సమస్యలను కూడా అవగాహన చేసుకోవాల్సిందిగా తాసిల్దార్ ను కోరుతున్నాము అని అన్నారు.. ఎలక్షన్ల నాటికి 9 వాగ్దానాలతో ముందుకు వచ్చి 36 వాగ్దానాలు పూర్తి చేసినటువంటి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు మరియు కూటమి పాలనకు ఎంతో తేడా ఉందని దాని గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని మీరు సిద్ధంగా ఉన్నారా అని సూటి ప్రశ్నలతో అడిగారు.. భూమిని పండించి ప్రజలకు ఎంతో ఉపయోగపడే రైతుల సమస్యలకు ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది మరియు ప్రజలు కూడా ఈ విషయాలను అవగాహన గా తీసుకుంటారని భావిస్తున్నాను.. అలాగే రేపు సోమవారం జరగబోయే అన్నదాతలకు అండగా వైఎస్ఆర్సిపి జెండా ర్యాలీకు ప్రతి ఒక్క రైతు మరియు సామాన్య ప్రజలు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తారని కోరుకుంటున్నాను

# మెండి కమలకు ఉమెన్ ఆఫ్ ఎక్స్ లెన్స్ నారి రత్న జాతీయ పురస్కారం



అమలాపురం/ ముమ్మిడివరం పలనాడు జ్యోతి మార్చి 7:అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో విజయవాడలో మార్చి 9వ తేదీ ఆదివారం జరిగే ఉమెన్ ఆఫ్ ఎక్సెన్స్ నారీ రత్న జాతీయ పురస్కారానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని ముమ్మిడివరం గ్రామానికి చెందిన సేవా శిరోమణి, మదర్ తెరిసా ఉమెన్స్ వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు మెండి కమల ఎంపికైనారు. ఈ మేరకు శ్రీ శ్రీ కళావేదిక వే సీఈవో డాక్టర్ కత్తి మండ ప్రతాప్ కుమార్ నుండి కమలకు జాతీయస్థాయిలో "నారీరత్న" అవార్డుకు ఎంపికైనట్లు ఆహ్వానం అందింది .మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 9వ తేదీ ఆదివారం శ్రీ శ్రీ కళావేదిక తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ విజయవాడలో ఆశిష్ స్టూడియో గాంధీనగర్ లో జరిగే సభలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును కమలకు అందజేస్తారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు కమల తెలిపారు. తనను ఈ అవార్డుకి ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళావేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ కు, జాతీయ మహిళా అధ్యక్షురాలు కొలి రమావతి కి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోనసీమలోమెండి కమల అనేక సేవా సామాజిక కార్యక్రమాల్లో ముందుండి నిర్వహిస్తూ ఉంటారు. ఎవరికి ఆపదొచ్చిన నేనున్నానంటూ వాళ్లకు సేవలు చేస్తూ ఉంటుంది. ముమ్మిడివరంలో మదర్ థెరీసా మహిళా వాకర్స్ ఆరోగ్య సంస్థను ప్రారంభించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాలలో కూడా ఆమె అనేక కార్యక్రమాలునిర్వహిస్తున్నారు. పోవాటికి ఎంపికైనందుకు ఆమెను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ఉభయ తెలుగు రాష్ట్రాల తెలుగు అధ్యాపక సంఘం గౌరవ ఉపాధ్యక్షులు, సాయి సంజీవిని వాకర్స్ యోగ ఆరోగ్య సేవా సంస్థ కార్యదర్శి డాక్టర్ నల్లా నరసింహమూర్తి అమలాపురం నడిపూడి వాకర్స్ అండ్ లాఫింగ్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి వి వి.సత్యనారాయణ, అంతర్జాతీయ వాకర్స్ చీఫ్ కో-ఆర్డినేటర్ తేతల సత్యనారాయణ రెడ్డి, కమలను అభినందించారు.

# అక్రమ లేఔట్ లపై క్కుపాదం.....నుడా చ్కెర్మన్ కోటంరెడ్డి



కావలి, పలనాడు జ్యోతిఅక్రమ లేఔట్ లపై ఉక్కుపాదం మోపుతానని నుడా చ్కెర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం నాడు ఆయన కావలి పట్టణంలోని ఎమ్ఐ జి లేఔట్ ను సందర్శించారు. అనంతరం పోలీస్ అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు గత వైకాపా పాలనలో భూ కుంభకోణాలు విపరీతంగా జరిగాయన్నారు. జిల్లాలో ఎక్కువ అక్రమాలు జరిగింది కావలిలోనే అని అన్నారు. కావలి పురపాలక పరిధిలో 700 కోట్ల రూపాయలు విలువైన 128 ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేశారన్నారు. వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు కావలి ఎమ్మెల్యే తో కలిసి ప్రత్యేకంగా చర్చిస్తామన్నారుఅక్రమ లేఔట్ లో దారులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి భూ యజమానుల దగ్గర నుంచి రెండు రూపాయల వడ్డీతో అసలు కలిపి చెల్లించేలా కృషి చేస్తామన్నారు. ఎం ఐ జి లేఔట్ లో అన్ని వస్తువులు కల్పిస్తామన్నారు. తాను ఎప్పుడూ ఎవరికి లొంగనని రాజీలేని పోరాటం చేస్తానని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో అధికారులు నుడా వైస్ చ్కెర్మన్ సూర్యతేజ , ఆర్డీవో వంశీకృష్ణ , మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ , టిడిపి పట్నం అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, టీడీపీ సీనియర్ నాయకుడు బావనాని సురేష్ ,టిడిపినాయకులు,అధికారులు ఆయన వెంట ఉన్నారు.

# మహిళా దినోత్సవంపై అవగాహనా కార్యక్రమాలు




పలనాడు జ్యోతి: అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలుచోట్ల ర్యాలీలు , అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. అమలాపురం: సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలమని జెసి టి.నిషాంతి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి నల్ల వంతెన సెంటర్ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సంబరాలతో ఘనంగానిర్వహించిన ర్యాలీని ఆమె స్థానిక కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారన్నారు.కార్య క్రమంలో ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి, డిఆర్‌డిఎ మెప్మా సిబ్బంది, పాల్గొన్నారు. కొత్తపేట:విద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని కొత్తపేట ఎస్ఐ జి.సురేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఐ పిలుపుమేరకు మహిళలకు ఆత్మరక్షణకై అవగాహన కార్యక్రమం స్థానిక భాష్యం స్కూల్ నందు జరిగినది. కార్యక్రమంలో ఆయన పాల్గొని పాల్గొన్నారు. విద్యార్థినులు చిన్నతనం నుండి విద్య తో పాటు ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని అన్నారు.ముఖ్యంగా మహిళలు మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిలో శిక్షణ తీసుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ లో మార్షల్ హార్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు వారి ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ యం. లోకేశ్వరరావు, చాంప్స్ ప్రిన్సిపల్ ఎన్.రమాజ్యోతి, కోచ్ జి. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు కొత్తపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుగును నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. దశాబ్దాలుగా సేవలందిస్తున్న మహిళా ఉద్యోగునిలను సత్కరిస్తారన్నారు. కార్యక్రమానికి తెలుగు మహిళలందరూ హాజరు కావలసిందిగా కోరారు. ఆలమూరు: నేటి సమాజంలో జాతి నిర్మాణం, సమగ్రత, సామరస్యత, శాంతి పెంపొందించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వారే వెలుగు రేఖలని ప్రముఖ న్యాయవాది, వెన్నెల సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేమగిరి నరసింహమూర్తి అన్నారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# పలనాడు జ్యోతి వార్తా కథనానికి స్పందించిన డిపిఓ.

## సోమరాజు పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఆదేశాలు జారీ చేసిన వైనం. ఎట్టకేలకు ఐదు లక్షల రూపాయల విలువ చేసే ప్రభుత్వ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న ఈ ఓ ఆర్ డి ఓ కార్యదర్శి.




సోమరాజు పల్లి పంచాయితీ చెత్త బండి వాహనం. సెవెన్ హార్స్ కంపెనీ వద్ద ప్రత్యక్షం.
గత కొద్ది నెలల క్రితం నుంచి అక్కడే ఉన్న వాహనం. పట్టించుకోని పంచాయితీ కార్యదర్శి.
సంబంధిత అధికారుల నిర్లక్ష్యం బట్టబయలు. జిల్లా కలెక్టర్, డిపిఓ మీరైనా చర్యలు తీసుకుంటారా.

సింగరాయకొండ. (పలనాడు జ్యోతి) మార్చి 7. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం సోమరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సెవెన్ హార్స్ ప్రైవేట్ కంపెనీ వద్ద సోమరాజు పల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన చెత్త ట్రక్కు బండి వాహనం గత ప్రభుత్వ హయాంలో నుంచి అక్కడే ఉంది వరకు ఆ వాహనాన్ని పట్టించుకున్న పట్టించుకున్న సంబంధించిన అధికారి ఎవరూ లేరు ఎట్టకేలకు బుధవారం నాడు పలనాడు జ్యోతి దినపత్రికలో వచ్చిన వార్త కథనాన్ని చదివి స్పందించిన ప్రకాశం జిల్లా డిపిఓ వెంటనే సోమరాజు పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు కారణం ఏమిటంటే సోమరాజు పల్లి గ్రామపంచాయతీ చెత్త బండి ట్రక్కు వాహనం సెవెన్ హార్స్ ప్రైవేట్ కంపెనీ వద్ద ఉందని ఆ వాహనాన్ని తక్షణమే స్వాధీనం చేసుకొని సోమరాజు పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందుకి తీసుకువచ్చి స్వాధీనం చేసుకోవాలని డిపిఓ ఆదేశాలు జారీ చేశారు తక్షణమే హుటాహుటిన సింగరాయకొండ మండల ఈవో ఆర్డీవో సోమరాజు పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ఆగమేఘాలమీద సెవెన్ హార్స్ కంపెనీ వద్ద ఉన్న సోమరాజు పల్లి చెత్త బండి ట్రక్కు వాహనం తీసుకువచ్చి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు స్వాధీనం పరిచారు ఇద్దరు అధికారులు గత ప్రభుత్వ హయాంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అప్పట్లో స్వచ్ఛభారత్ కింద ఈ వాహనాన్ని మంజూరు చేశారు కానీ అప్పట్లో ఈ వాహనం అక్కడే ఉండడం గమన హారం ఏది ఏమైనప్పటికీ బుధవారం నాడు పలనాడు జ్యోతి దినపత్రికలో వచ్చిన కథనాన్ని చదివి వెంటనే స్పందించిన ప్రకాశం జిల్లా డిపిఓ సోమరాజు పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయటంతో ఎట్టకేలకు 7 హార్స్ కంపెనీ వద్ద ఉన్న పంచాయతీ వాహనాన్ని గురువారం ఉదయం సోమరాజు పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ఈఓఆర్డిఓ గ్రామపంచాయతీ కార్యాలయం ముందుకు తీసుకువచ్చి స్వాధీనం చేసుకున్నారు అధికారులు పట్ల గ్రామపంచాయతీ ప్రజలు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు

# నిరుపేదల ఆర్థిక ఎదుగుదలకు విశ్వకర్మ యోజన- దేవాదుల







అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 7: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దుర్గా మల్లేశ్వర స్వామి కార్పొరేటర్ చేతివృత్తుల సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజన శిక్షణ తరగతులకు పాల్గొనిఅమలాపురంఏఎమ్ ఐ టి ఐ కాలేజీ నందు కార్యక్రమం నిర్వహించినారు,ఈ కార్యక్రమంలో చంద్రమౌళి జనగం అసిస్టెంట్ డైరెక్టర్ డి ఎఫ్ ఓ, పీకే పీ ప్రసాద్ జనరల్ మేనేజర్ జిల్లా పరిశ్రమల చీఫ్ గెస్ట్, కేశవర్మ సి డి ఎం, అధికారులు పాల్గొన్నారు,విశ్వకర్మ యోజన 18 రకముల అర్హులైన అభ్యర్థులకు శిక్షణ తరగతుల గురించి బ్యాంకుల యొక్క లోన్ గురించి మాట్లాడుతూఈ పథకం వలన ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉపయోగపడేలాగా పీఎం విశ్వకర్మ యోజన పథకం ప్రవేశపెట్టబడినది ని, బ్యాంకు లోన్ అతి తక్కువ వడ్డీతో లబ్ధిదారులకు లక్ష రూపాయలక్ష నుండి 5 లక్షల వరకు ఋణసదుపాయం కల్పిస్తుందని, చేతి వృత్తిదారులు, మహిళలు ఉపయోగించుకోవచ్చునని, చేతి వృత్తిదారులైన నిరుపేదలకు ఆర్థికంగా ఎదుగుదలకు ఉపయోగపడుతుందని,చిన్న తరహా పరిశ్రమ వలన దేశ అభివృద్ధి చెందుతుందని అధికారులు తెలియజేశారు.

# అల్లవరంలో పడకేస్తోన్న అభివృద్ధి..!

### ఎక్కడవేసిన గొంగళి అక్కడే చందంగా పీఆర్ వర్కులు..
### జేఈ శెలవుపై వెళ్లడంతో పనులకు తీవ్ర ఆటంకం..
### ప్రత్యామ్నాయం చూపాలంటున్న ప్రజలు..







అల్లవరం మండలం 07.03.2025 పల్నాడు జ్యోతి న్యూస్. అల్లవరం, అల్లవరం మండలంలో అభివృద్ధి పనులు పడకేస్తున్నాయి.. గత కొన్ని రోజులుగా అభివృద్ధి పనులు విషయంలో నిజ్తేజం అలముకుంటోంది.. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరగాల్సిన పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారగా దీనికి మండల ఇంజనీరింగ్ అధికారి దీర్ఘకాలిక శెలవుపై వెళ్లడం ప్రధాన కారణంగా కనిపిస్తోంది.. మండలంలోని గ్రామాల్లో పనులకు సంబంధించి పనుల అంచనాలు, సాంకేతిక అనుమతులకు సంబంధించి ఏపనులు జరగాలన్నా మండల ఇంజనీరింగ్ అధికారి సంతకాలు తప్పనిసరి కావడంతో అభివృద్ధి పనుల విషయంలో తీవ్ర అడ్డంకిగా మారుతోంది.. అయితే ఈ పరిస్థితిపై ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన ఉన్నతాధికారులు చోద్యం చూస్తూ కాలం వెళ్లదీయడంపై మండల ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోంది..

అల్లవరం మండలంలో ప్రస్తుతం 21 గ్రామ పంచాయతీల పరిధిలో ఆర్థిక సంఘం నిధులుతోపాటు ఎన్ఆర్ఈజీఎస్, సీఎస్ఆర్, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు, గ్రామపంచాయతీ సాధారణ, 15వ ఆర్థిక సంఘం తదితర నిధులు మంజూరైన పరిస్థితి ఉంది.. అయితే ఈ నిధులకు సంబంధించి గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, రిటైనింగ్ వాల్స్‌తోపాటు పలు ప్రభుత్వ శాఖల భవనాలు నిర్మాణం జరగాల్సిఉంది.. వేసవి కాలం కావడంతో ఈపనులు వేగవంతంగా చేపట్టేందుకు అనువైన పరిస్థితి ఉండగా ప్రస్తుతం ఆదిశగా ఏ మాత్రం అడుగులు పడని దుస్థితి ప్రస్తుతం మండలంలో కనిపిస్తోంది.. అయితే మండల ఇంజనీరింగ్ అధికారి గత రెండు వారాలుగా సెలవులో ఉండడం అభివృద్ధి పరమైన సన్నద్ధత పూర్తిగా కనుమరుగయ్యింది..

ప్రభుత్వ లక్ష్యానికి అవరోధం..

గ్రామాల్లో మౌలిక సదుపాయాలతోపాటు గ్రామాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోండగా గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేసిన పరిస్థితి ఉంది.. గ్రామాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ సార్థ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లెపండుగ అమలుచేస్తోంది.. దీంట్లో భాగంగా అల్లవరం మండలానికి సుమారు రూ.2.24 కోట్లు నిధులు మంజూరయ్యాయి.. వీటిలో 50 శాతం పనులు కూడా పూర్తికాగా తుదిదశ పనులు చేపట్టాల్సిఉంది.. అయితే మండలంలో ప్రస్తుతం పంచాయతీరాజ్‌శాఖ మీద అలముకున్న నిస్తేజం మాత్రం అభివృద్ధిలో మండలాన్ని అధోగతి పాలు చేస్తోన్న పరిస్థితి కనిపిస్తోంది.. ఇదిలా ఉంటే మార్చి నెలాఖరుకు ఆర్థిక సంవత్సరం ముగుస్తుండగా ఎక్కడక్కడే ఆగిపోయిన పనుల విషయంలో మండలంలో గందరగోళ పరిస్థితి తలెత్తుతోంది.. అయితే ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు బాధ్యతలు అప్పగించే ఆలోచనలో ఉన్నతాధికారులు ఉండగా ఇది ఎంతవరకు ఆమోదయోగ్యంగా ఉంటుందోనన్న చర్చ జరుగుతోంది..

# మహిళలకు ఆర్థిక సమానత్వం కోసం కృషి చేయాలి. సిఐటియు




పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: ఫిబ్రవరి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం పెనుగొండ పంచాయతీ పార్కు వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో శ్రామిక మహిళలు సంఘీభావ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక సమానత్వం, స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లేని అభాగ్యులు కోసం మన వంతు కృషి చేయాలని అన్నారు. ఈరోజు అన్ని రంగాల్లో మహిళలు శాసించే స్థాయికి చేరుకుంటున్నారని దీని వెనుక ఎందరో త్యాగం వల్ల మరెందరో బలిదానాల వల్ల ఇది సాధ్యమైందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీల పెనుమంట్ర ప్రాజెక్టు లీడర్ కే తులసి మాట్లాడుతూ ఇది ఒకరికొకరు పుష్ప గుచ్చాలు ఇచ్చి పుచ్చుకునే శుభాకాంక్షలు తెలుపుకునేందుకు సందర్భం కాదన్నారు. మహిళల శ్రమ దోపిడీపై గళం విప్పాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అడగాలని కోరారు. మన పిల్లల భవిష్యత్తు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఎండగట్టాలని అన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర దేశంలో అక్షరాస్యత 75% కూడా చేరుకోలేదని ఎద్దేవా చేశారు. గృహింస ఎంత మాత్రం తగ్గలేదని, ప్రైవేటు సెక్టార్లులో పురుషులతో సరి సమానంగా మహిళలకు వేతనాలు అందడం లేదని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుడిమెట్ల వరహాల రెడ్డి, శ్రామిక మహిళలు పిడి పరమేశ్వరి, నీలవేణి, శ్రీదేవి, ఉషశ్రీ, రాధా పలు సంఘాల మహిళా నేతలు పాల్గొన్నారు.

# బెల్లంకొండ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు




పలనాడు జ్యోతి న్యూస్ బెల్లంకొండ బెల్లంకొండ మండలం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో సాయి సుధీర్ కుమార్ ఎస్బిఐ మేనేజర్ మరియు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆయుష్ వైద్య శిబిరం మరియు సీజనల్ వ్యాధుల గురించి మహిళలకు అవగాహన కల్పించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత తెలియపరిచి ఎండలు ఎక్కువగా అవుతున్నాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరచి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నరేష్ ఆయుష్ సిబ్బంది వెంకట రామయ్య గ్రామ పెద్దలు పావని సుజాత లీలమ్మ మొదలగువారు పాల్గొన్నారు

# మహిళా దినోత్సవ వేడుకలు



అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 7 :ప్రతీ ఏటా మార్చి 8 వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆల్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మలికిపురం ,మానవతా మూర్తులు - సామాజిక సేవా సంస్థ బట్టేలంక వారి ఆధ్వర్యంలో మలికిపురం ఎఫ్ డి టి విద్యాసంస్థల ప్రాంగణంలోని సెమినార్ హాల్లో ఒకరోజు ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. వివిధ విద్యా సంస్థల విద్యార్థినులు హాజరైన సమావేశంలో సమాజంలో వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పలువురు మహిళలు (విద్య,వైద్యం,న్యాయం, పోలీసు, రాజకీయ,సేవా విభాగం, అంగన్వాడీ,ఆశా వర్కర్లు, పారిశుధ్యం, తదితరాలు) పాల్గొన్న ఈ సమావేశంలో రాజోలు సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలారాణి ,ట్రైనీ డిఎస్పీ పి.ప్రదీప్తి, ఎంపిపి సత్యవాణి, జెడ్పీటీసీలు దొండపాటి అన్నపూర్ణ, బల్ల ప్రసన్న కుమారి, డాక్టర్ వరలక్ష్మి,డాక్టర్ అలేఖ్య, డాక్టర్ అనూష, మాజీ జడ్పీటీసీ భూదేవి, జక్కంపూడి శ్రీదేవి, ఉలిశెట్టి అన్నపూర్ణ, ఆవుపాటి ఉమా నాగ శివ జ్యోతి,మట్టపర్తి లక్ష్మి,ఉషా మోడల్ స్కూల్ కరస్పాండెంట్ మాధురి లతో పాటు వివిధ రాజకీయ పార్టీల మహిళా నాయకురాళ్ళు, విద్యా సంస్థల మహిళా యజమానులు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయినిలు, పలు గ్రామాల సర్పంచ్లు,ఎంపిటిసిలు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, పారిశుధ్య కార్మికురాళ్ళు ఇలా ఒకరేమిటి సమాజంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న సుమారు 50 మంది పాల్గొని మహిళా దినోత్సవ ప్రాధాన్యత వివరిస్తూ,తమ జీవితానుభవాలతో విద్యార్థినులకు మార్గదర్శనం చేశారు. ఈ- వేస్ట్ రీసైక్లింగ్ పై ప్రాజెక్టు తయారు చేసి న్యూఢిల్లీ లో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రశంసలు పొందిన వివేకానంద స్కూలు చిన్నారులు సాధిక,రోజలిన్ లు పాల్గొని తమ తోటి విద్యార్థినిల్లో ఉత్సాహం నింపారు.. అనంతరం హాజరైన అతిధులందరికీ విద్యార్థి( ఏ ఎస్ డబ్ల్యూ ఏ) అధ్యక్షులు పోలిశెట్టి గణేష్, మానవతా మూర్తులు సంస్థ అధ్యక్షుడు బోనం రాజు,వివేకానంద ప్రసాద్, పాటబల్ల సూరిబాబుల ఆధ్వర్యంలో పూలదండ,శాలువా, మెమెంటో, స్వీట్ బాక్స్ అందించి ఘనంగా సన్మానించారు.అనంతరం మహిళా దినోత్సవం ఘనంగా జరిపినందుకు మహిళా సోదరీమణులంతా ఆత్మీయ కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి



నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 7 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 22 మందికి మంజూరైన రూ.30 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేసిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితో పాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం మంజూరు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సభ



పలనాడు జ్యోతి పిడుగురాళ్ళ గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం మరియు ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశం గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు సూచన మేరకు... పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలోని కేఎం కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు, ఆవిర్భావ సభ నరసరావుపేట పార్లమెంటరీ సమన్వయకర్త కిలారు రోశయ్య పాల్గొన్నారు,

అనంతరం ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు,

అనంతరం మీడియా సమావేశం లో... అసాపేట పార్లమెంటు సమన్వయకర్త కిలారు రోశయ్య మాట్లాడుతూ.. మార్చి 14 పిఠాపురంలో జరిగే సభ ఒక చరిత్ర సృష్టించబోతుందని, ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత జన సైనికులు చేసుకునేటువంటి గొప్ప పండుగని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు జనసేన నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేయనున్నారని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో గురజాల నియోజవర్గ సమన్వయకర్త కటకం అంకారావు మాట్లాడుతూ..

మార్చి 14 జరిగే ఆవిర్భావ దినోత్సవానికి గురజాల నియోజవర్గం నుంచి భారీగా జనసైనికులు పాల్గొనబోతున్నారని, జనసైనికుల 10 సంవత్సరాల కల నెరవేరిన తరువాత మొదటి ఆవిర్భావ సభ సభని పండగలా చేసుకోబోతున్నారని అన్నారు, గురజాల నియోజవర్గంలో నాయకులు అందరం కలిసి ఆవిర్భావ సభను విజయవంతం చేస్తామని అన్నారు,

ఈ సందర్భంగా పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ....

పది సంవత్సరాలుగా జనసేన పార్టీ కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేశారని, దాని ఫలితమే వందకు వంద స్ట్రైక్ రేట్ తో అధికారంలోకి వచ్చిన దేశంలోనే మొట్టమొదటి పార్టీ జనసేన పార్టీ అని కొనియాడారు,

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బడిదల శ్రీనివాసరావు, అంబటి మల్లి, నియోజవర్గ ఐటీ కోఆర్డినేటర్ మునగా వెంకట్, నియోజవర్గ అధికార ప్రతినిధి అడపా వెంకట్, జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాసిం సైదా, మాచవరం మండల అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, దాచేపల్లి మండల అధ్యక్షుడు పాముల కిషోర్, గురజాల మండల అధ్యక్షులు ఉప్పిడి నరసింహారావు, గురజాల కౌన్సిలర్ చింతకాయల కళ్యాణ్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుమర్తి మనీ, సలీం, వీర మహిళలు రమణ, మల్లేశ్వరి, శ్రీలత, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు గ్రామ పార్టీ అధ్యక్షులు మొదలగు వారు పాల్గొన్నారు,

# సీతంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విజయనగరం :పలనాడు జ్యోతి: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జ్యోతిష్యరాలు, సాహితీవేత్త శ్రీమతి మహాలక్ష్మి, టైల్స్ రంగంలో వ్యాపారవేత్త శ్రీమతి హారిక మరియు శ్రీమతి మంగమ్మ విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీమతి మహాలక్ష్మి మాట్లాడుతూ స్త్రీమూర్తి గొప్పతనాన్ని వివరిస్తూ, స్త్రీలు సంకల్పబలముతో ఏమైనా సాధించగలరని అన్నారు. శ్రీమతి హారిక మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. శ్రీమతి మంగమ్మ మాట్లాడుతూ స్త్రీలు స్వయంకృషితో ఏ రంగంలోనైనా రాణించగలరని తెలియజేశారు. మహిళా దినోత్సవ వేడుకల లో భాగంగా మహిళా అధ్యాపకులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# మండలంలో క్షయ రహిత గ్రామాలు ఎంపిక

గణపవరం : పలనాడు జ్యోతి: గణపవరం మండలంలో వీరేశ్వరపురం, చినరామచంద్రపురం గ్రామాలు క్షయవ్యాధి రహిత గ్రామాలుగా ఎంపిక అయినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బాను నాయక్ తెలిపారు. శుక్రవారం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్థానిక డాక్టర్ పి కిరణ్మయి నికలసి మాట్లాడిన అనంతరం పైరెండు గ్రామాలను సందర్శించారు. ఈసందర్భంగా బానునాయక్ మాట్లాడుతూ గత ఏడాది ఈగ్రామాల్లో క్షయ వ్యాధి సర్వేలో ఒక్క కేసు కూడ నమోదు కాలేదని చెప్పారు. అందువలన ఈ రెండు గ్రామాలను క్షయ వ్యాది రహిత గ్రామాలుగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. క్షయ వ్యాది పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
RNI No. APTEL/2023/86199



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని కలిసిన గుత్తి త్యాగరాజు.



వరదయ్యపాలెం పలనాడు జ్యోతి ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు, దగ్గుబాటి పురందేశ్వరిని, రేణిగుంట లోని తిరుపతి విమానాశ్రయం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి,చేనేత ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వీనర్ గా సమాజం తరపున బీజేపీ నాయకుడిగా గుత్తి త్యాగరాజు సాదర స్వాగతం పలకడం జరిగింది. తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్,జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప,జిల్లా అధికార ప్రతినిధి పొనగంటి భాస్కర్సమక్షంలో కొన్ని ముఖ్య విషయాలు గురించి మాట్లాడటం జరిగింది.

## శ్రీ ప్రసన్న ఆంజనేయ మూడవ వార్షికోత్సవం...



పలనాడు జ్యోతి గురజాల గురజాల నగర పంచాయతీ పరిధిలోని ముక్కంటీశ్వర స్వామి దేవాలయం ఎదురు వీధిలో వేచి ఉన్నటువంటి శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామివారి3 వ వార్షికోత్సవం మహోత్సవాన్ని పురస్కరించుకొని మొదటి రోజున పుణ్య దంపతులు నల్ల నాగేశ్వరరావు రామ కోటమ్మ పీటల మీద కూర్చుని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, వేద పండితులు కారంపూడి మాధవాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఎంత వైభవంగా నిర్వహించారు, మూడవ వార్షికోత్సవం సందర్భంగా గురజాల పట్టణానికి చెందినటువంటి తాడపనేని పుల్లయ్య సీతారావమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శ్రీ ప్రసన్న ఆంజనేయ ఉత్సవ విగ్రహాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు బహుకరించారు, ఈ కార్యక్రమంలో ఉన్నం పవన్ కుమార్ , ఎర్ర మాస్ సతీష్ కుమార్ , నల్ల సాయికుమార్, నేలవల్లి నవీన్ కుమార్ చేతుల మీదుగా ప్రసన్నాంజనేయ స్వామిఉత్సవవిగ్రహాన్ని ఆలయఅభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు

# 10 జిల్లాల్లో పి4 సర్వే- కాకినాడ కలెక్టర్




అమలాపురం /కాకినాడ, పలనాడు జ్యోతి స్టాప్ రిపోర్టర్7:జిల్లాలో పి-4 సమగ్ర సర్వే ప్రక్రియను పారదర్శక రీతిలో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. శుక్రవారం మద్యాహ్నం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించి, జిల్లాలో శనివారం నుండి నిర్వహించనున్న పి-4 సర్వే,సాగునీటి ఎద్దడి నుండి రబీ పంటలను కాపాడటం, లాండ్ కన్వర్షన్, మ్యుటేషన్ల ప్రక్రియలో దళారులను అరికట్టడం,లారీ రవాణా రంగంలో స్వేచ్ఛాయుత వాతావరణం, కాకినాడ ఎన్టీఆర్ బీచ్ ఫ్రంట్ లో పరిశుభ్రమైన ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పడం అంశాలలో చేపట్టిన చర్యలను వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం లేని స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టిసిపేషన్ (పి-4) విధానం చేపట్టిందని, ఇందుకు ప్రభుత్వం వద్ద ఇప్పటికే ఉన్న సమాచారాన్ని మరింత సమగ్ర పరిచేందుకు పి-4 సర్వేను నిర్వహిస్తోందన్నారు. ఇప్పటికే 10 జిల్లాల్లో ఈ సర్వే ప్రక్రియ జరుగుతుండగా, మిగిలిన జిల్లాల్లో ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం శనివారం నుండి ఈ సర్వే జరుగుతోందన్నారు.కాకినాడ జిల్లాలో ఈ సర్వే ప్రక్రియను ఎంపిడిఓలు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది నిర్వహిస్తారని, డిఆర్ఓ మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తారని తెలిపారు. మండల అధికారులకు ఇందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించామన్నారు.6 అంచల అర్హతా ప్రామాణికాల క్రింద అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికీ సచివాలయ సిబ్బంది వెళ్లి 25 క్వశ్చనైర్ అంశాల సమాచారాన్ని సేకరిస్తారన్నారు.దాదాపు 4 నుండి 5 లక్షల కుటుంబాల నుండి సేకరించిన ఈ సర్వే ఆధారిత సమాచారాన్ని గ్రామ సభలో ప్రదర్శించి, పారదర్శకమైన రీతిలో పేదలను గుర్తించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.నిరుపేద కుటుంబాలను పేదరికం నుండి బయటి తెచ్చేందుకు ఏవిధమైన శిక్షణ, ఉపాధి కార్యక్రమాలు అవసరం, ఏ విధమైన ఆలంబనలు చేపట్టాలనే అంశాల పైనే పి-4 సర్వే సమాచార సేకరకణ ఉంటుందని, సర్వే గురించి ఎటువంటి అపోహలకు గురికాకుండా వాస్తవమైన సమగ్ర సమాచారాన్ని సర్వేలో అందించి సహకరించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. జిల్లాలో తాళ్లరేవు, పిఠాపురం మండలాల్లోని రబీ పంటలకు ఎదురౌతున్న నీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలను ఆయన వివరించారు.ఈ మండలాల్లో సాధారణంగా రబీ పంటలకు సాగునీరు అందే భూములకు గడచిన 15 రోజులుగా నీరు అందక పంటలు సంకట పరిస్థితులు ఎదుర్కొంటున్నాయన్నారు. కాలువ ఎగువ ప్రాంతాల్లోని రైతులు వంతుల వారీ విధానానికి కట్టుబడక మోటార్లతో అక్రమంగా నీటిని వాడుకోవడం వల్లే ఈ కృత్రిమ నీటి ఎద్దడి తలెత్తుతున్నట్లు క్షేత్ర పరిశీలనలో గమనించామని, దీనిని అరికట్టేందుకు కఠినమైన నిర్ణయాలను నిష్కర్షగా అమలు చేస్తున్నామన్నారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఫిషరీస్ అధికారులను క్షేత్ర స్థాయిలో విస్తృతమైన తనిఖీలు నిర్వహించి అక్రమంగా నీరు తరలిస్తున్న మోటార్లను సీజ్ చేయాలని ఆదేశించామని ఆయన తెలిపారు.గోదావరి, ఏలేరు వ్యవస్థల క్రింద గల నీటి వినియోగదారుల సంఘాలు తమ తమ గ్రామాల్లో వంతుల వారీ విధానం సక్రమంగా పాటించేలా చూడాలని కోరామన్నారు.అక్రమంగా మోటార్లతో నీటిని మల్లింపుకు పాల్పడే వారిపై క్రిమినల్ నేరంగా పరిగణించి కఠినమైన చర్యలు చేపడతామని కలెక్టర్ సుస్పష్టమైన హెచ్చరిక జారీ చేసారు.జిల్లాలో రబీ పంటలను సజావుగా పూర్తి చేసుకునేందుకు రానున్న 20 రోజుల పాటు రైతులు అందరూ పరస్పర సహకారంతో వంతుల వారీ విధానాన్ని ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. అలాగే జిల్లాలో రైతులెవరైనా సాగునీటికి సంబంధించి సమస్యలు ఎదుర్కొంటున్నా, నీటి అక్రమ తరలింపు జరుగుతున్నా లోకేషన్ తోపాటు వివరాలను 7993332244 నెంబరు ద్వారా నేరుగా తనకు తెలియజేస్తే తక్షణ చర్యలు గైకొంటామని ఆయన తెలిపారు. జిల్లాలో భూముల మ్యుటేషన్లు, లాండ్ కన్వర్షన్ వంటి సేవల కోరకు ప్రజలు బ్రోకర్లు, మీడియేటర్లను ఆశ్రయించి డబ్బులు పోగొట్టుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఈ సేవల కొరకు అందిన ధరఖాస్తులపై 21 రోజుల నిర్థిష్ట కాలపరిమితిలో పరిష్కారం ఉంటుందని, ఈ కాలంలో వాటిని తిరస్కరించని పక్షంలో, అవి ఆటోమేటిక్ గా ఆమోదం పొందుతాయని, ప్రజలు బ్రోకర్లను ఆశ్రయించి వృధాగా డబ్బలు నష్టపోవద్దని ఆయన ప్రజలకను కోరారు. బ్రోకర్ వ్యవస్థ నిర్మూలనకు తహశిల్దారులు, ఆర్డిఓలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసామన్నారు. కాకినాడ లోని లారీ యజమానులు, పరిశ్రమల మద్య సరకు రవాణా లావాదేవీలు, చార్జీల అంశాలలో నెలకొన్న అవాంఛనీయ వివాదం పై మాట్లాడుతూ ఇరువర్గాలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ కార్యకలాపాలను నిర్వహించకోవాలని సూచించారు.తాము చెప్పిన రేట్లకే, తమ ద్వారానే సరుకు రవాణా జరుపుకోవాలని, బయటి లారీలను పెట్టుకుంటే అడ్డగిస్తామని లారీ యజమానులు పరిశ్రమలను నిర్బందించడం సరికాదన్నారు. తమకు నచ్చిన సేవలను, నచ్చిన ధరలో వినియోగించు కోవడానికి పరిశ్రమలకు స్వేచ్ఛ ఉందని, దానిని అడ్డగించే చర్యలకు పాల్పడే వారు శిక్షార్హులవుతారని కలెక్టర్ తెలిపారు కాకినాడ తీరంలోని ఎన్టిఆర్ బీచ్ ఫ్రంట్ ను పునరుద్దరించి, ప్రజలకు తిరిగి అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలియజేశారు. కౌడా ఆధ్వర్యంలో 3.5 కోట్ల నిధులతో ఎన్టీఆర్ బీచ్ ను శుభ్ర పరచి మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, డస్ట్ బిన్లు ఏర్పాటు చేసి, నిర్వహణ, పర్యవేక్షణకు సూపర్ వైజర్, సిక్యూరిటీ గార్డులను నియమిస్తున్నామని ఆయన తెలిపారు.కాకినాడ నగర, జిల్లా ప్రజల ఆహ్లాదం కొరకు కోట్లు వెచ్చించి అందుబాటులోకి తెస్తున్న ఈ బీచ్ ను పరిశుభ్రంగా ఉంచ వలసిన భాద్యత సందర్శకులపై ఉందని, ఎవరైనా బీచ్ లో చెత్త వేసి, పరిశుభ్రతను పాడుచేస్తే 500 రూపాయలు జరిమాన విధిస్తామని కలెక్టర్ స్పష్టం చేసారు. కాకినాడ తీరం నుండి హోప్ ఐలాండ్ వరకూ బోటింగ్ ఆకర్షణ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

# పాత సింగరాయకొండ లో పడకేసిన పారిశుధ్యం

### పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి. డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం. ఈ దుర్గంధం మేం భరించలేం బాబోయ్. స్వైర్య విహారంగా మారిన దోమలు. కొట్టే వారి యాదవ బజారున డ్రైనేజీ కాలువల్లో దుర్గంధం అధికం.

సింగరాయకొండ. (పలనాడు జ్యోతి) మార్చి 7. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానమునకు దక్షిణం భాగాన కొట్టే యాదవ బజారు పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు ముందుకు సాగిపోవడానికి వీలు లేక ఆ కాలువల్లో చెత్తాచెదారం చేరి అందులో దోమలు అధిక సంఖ్యలో ఉండడం సాయంత్రం ఐదు గంటల దాటిన తర్వాత నివాస గృహాల ప్రజలపై దోమలు స్వైర్యవిహారం చేస్తున్నయని దోమ కాటుకి ఎక్కడ ఎవరు కి ఎటువైపు నుంచి ఎలాంటి రోగాలు వస్తాయోనని పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు, మరొక ముఖ్య విషయం ఏమిటంటే కనీసం డ్రైనేజీ కాలువలు ఎక్కడ నూతనంగా నిర్మాణాలు ఇక్కడ నోచుకోలేదు తాత్కాలికముగా తూతూ మంత్రముగా నామమాత్రంగా కాలువలు ఉన్నాయి మరొకచోట అనగా కొట్టి యాదవ రాజుల బజార్ లలో డ్రైనేజీ కాలువ నిర్మించి ఉంది కనీసం పూడిక తీత పనులు కూడా తీయకపోవడం గమన హారం అలాగే బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లకపోవడం విడ్డూరంగా ఉంది పంచాయతీ అధికారులు ప్రతినెల జీతాలు తీసుకుంటున్న శ్రద్ధ ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించిన దాఖలాలు కూడా లేకపోవడం కోస మెరుపు ఇది ఇలా ఉండగా గ్రామపంచాయతీ కార్యదర్శి మాత్రం ఇటువైపు కన్నెత్తి చూసి డ్రైనేజీ కాలువలు పరిశీలించి వాటిని శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి కాలువల్లో దోమలు లేకుండా దుర్వి వాసన రాకుండా నియంత్రయించవలసిన గ్రామపంచాయతీ అధికారి ఈ కాలువల విషయంపై ప్రేక్షక పాత్ర పోషించడం విడ్డూరముగా ఉందని గ్రామపంచాయతీలోని ప్రజలు చెప్పుకుంటున్నారు సాక్షాత్తు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు సచివాలయం వాలంటరీ మంత్రివర్యులు కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ హ్యాట్రిక్ శాసనసభ్యుడు సీనియర్ నాయకుడు రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి కాన్స్టిట్యూషన్ లోనే ఉన్న సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ ఈ విధంగా ఉందంటే సంబంధిత శాఖ అధికారుల పనితీరు ఏ విధంగా ఉందంటే ఇట్టే అర్థమవుతుంది ప్రజా సమస్యలు పై అలుపెరగని పోరాటం చేస్తున్న మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి ప్రాతినిధ్యం ఊహిస్తున్న తన నియోజకవర్గ పరిధిలో ఉన్న ఈ పంచాయతీ ప్రజలు గడచిన శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామికి మద్దతు అన్ని వర్గాల ప్రజలు సహకరించారు అంతవరకు బాగానే ఉంది కానీ గ్రామపంచాయతీ కార్యదర్శి మాత్రం అందుకు విరుద్ధంగా ప్రజల పట్ల ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసం అని పాత సింగరాయకొండ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొక ముఖ్య విషయం ఏమిటంటే ఈ గ్రామ పంచాయతీ ప్రజలకు అనగా పెద్దూరు ప్రజలకు త్రాగునీటి సమస్య పెద్ద శాపంగా మారింది పాపం ఇక్కడ ప్రజలు గుక్కెడు త్రాగునీటి కోసం సోమరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పకీర్ పాలెం గ్రామానికి వెళ్లి అక్కడ వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్లి త్రాగునీరు వాటర్ బబుల్స్ ద్వారా తీసుకురావాల్సిన దుస్థితి ఏర్పడింది కానీ గ్రామపంచాయతీ కి కూత వేటు దూరములో ఉన్న పాత సింగరాయకొండ లో వాటర్ ప్లాంట్ ఒక ప్రైవేట్ కంపెనీ వారు అప్పట్లో గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు సహకరించారు గడచిన ప్రభుత్వంలో వాటర్ ప్లాంట్ పేరుతో పంచాయతీ సొమ్ము పక్కదారి పట్టింది అన్న విషయం కూడా ఆరోపణలు ఉన్నాయని ప్రజలు చెప్పుకుంటున్నారు ఇప్పటి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద మనసుతో ఆలోచించి గ్రామపంచాయతీ పెద్ద ఊరు ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్ ను యధాప్రకారంగా త్రాగునీరు సరఫరా చేసే విధముగా చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది కానీ గ్రామపంచాయతీ కార్యదర్శికి మాత్రం ప్రజల త్రాగునీరు సమస్య పట్ల ప్రేక్షక పాత్ర పోషించడం గమన హారం. అదేవిధంగా శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కింద భాగాన మండపం ఉంది ఆ మండపానికి పడమట భాగం దిగువ వరకు గత ప్రభుత్వంలో డ్రైనేజీ కాలువ పూడికతీత తీయించి వర్షాలు కురుస్తున్న సమయంలో ఆ కాల ద్వారా నీరు వాటర్ ప్లాంట్ పక్క బాగాన చెరువులోకి పోయేవి మరొక ముఖ్య విషయం ఏమిటంటే మండపానికి







దక్షిణం భాగాన అంటే రోడ్డు ప్రక్కన ఉన్న నివాస గృహాల వారు అక్కడ సిమెంట్ రోడ్డు వేసేటప్పుడు అప్పట్లో కింద పైప్లైన్ నెంబర్ చుకున్నారు దక్షిణం భాగం నుంచి పైపుల ద్వారా డ్రైనేజీ నీరు ఉత్తరం బాగానే ఉన్నా డ్రైనేజీ కాలువలో కలిపారు ఆ నీరు ఈ కాలువ ద్వారా గా దిగువకి పోతుండేది కానీ ఇప్పుడు అప్పట్లో పూడికతీత తీయించిన కాలువ ఇప్పుడు పూర్తిగా పూడ్చి వేసినాను ఇప్పుడు డ్రైనేజీ నీరు నివాస గృహాల పరిసర ప్రాంతాల్లోనే ఉండవలసిన దుస్థితి ఏర్పడింది కానీ ఆ కాలువ ఎందుకు పూడిపించింది ఎవరు డ్రైనేజీ కాలువ పూడ్చి వేయవలసిన దుస్థితి ఇప్పుడు ఎందుకు ఏర్పడింది ఇంత జరుగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే ఈ తతంగం అంత జరుగుతున్నప్పటికీ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రేక్షక పాత్ర పోషించడం విడ్డూరంగా ఉందని ఆ డ్రైనేజీ కాలువ పూడికతీత ఎందుకు తీయించలేకపోతున్నాడు అన్న విషయం కూడా ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ డ్రైనేజీ కాలువల దుస్థితిపై ప్రధానంగా పెద్దూరు ప్రజలు ఎదుర్కొంటున్న ఈ డ్రైనేజీ సమస్య పై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామంలో గ్రామపంచాయతీ ఫండ్స్ ద్వారా తుది మెరుగులు దిద్దే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుకుంటున్నారు మరి ముఖ్యంగా ఈ పంచాయతీ పరిధిలో పలు ప్రైవేట్ కంపెనీలు అధికంగానే ఉన్నాయి వాటి ద్వారా గ్రామ పంచాయతీకి రావాల్సిన ఆదాయ వనరులు పుష్కలంగానే వస్తున్నాయి అయితే పెద్దూరు ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ కాలువలు పూడికతీత పనులు త్రాగునీటి సమస్య డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయించడం బ్లీచింగ్ పౌడర్ చల్లించడం తదితర పనులు పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉంది పై విషయంపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు స్పందించి ప్రజా సమస్యల పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది పై విషయాలపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ కొండపి శాసనసభ హ్యాట్రిక్ సీనియర్ నాయకుడు అన్ని వర్గాల ప్రజలకు సంపరిచితుడు అందరివాడు డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి పాత సింగరాయకొండ పంచాయితీపై ప్రత్యేక దృష్టి సారించి అక్కడ సమస్యలు పై సంబంధిత శాఖ అధికారుల ద్వారా వివరాలు తెప్పించుకొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు శాఖల అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తారని గ్రామపంచాయతీ ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు

## పెదకూరపాడు అభివృద్ధి కోసం అసెంబ్లీలో తన గళాన్ని వినిపించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు కృతజ్ఞతలు :శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరసింహా..



క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 7. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం అసెంబ్లీలో తన గళాన్ని వినిపించిన యువ నాయకుడు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరులోని విలేకరులతో మాట్లాడుతూ పెద్దకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రోడ్లు, విద్య, వైద్యం అన్ని అంశాల గురించి మన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అసెంబ్లీలో తన గళాన్ని వినిపించి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చూపిన ప్రత్యేక చొరవని ప్రజలందరూ గమనించాలని తెలిపారు.ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులను అసెంబ్లీ సాక్షిగా తెలియపరచి నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతర శ్రమిస్తున్న మన యువ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు శివసేన పార్టీ తరఫున ధన్యవాదములు తెలియజేశారు . అభివృద్ధి కోసం పని చేస్తున్న ఆయన కు మద్దతుగా మా పార్టీ ఎప్పుడు ఉంటుందని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు తెలియజేస్తూ ఆయన ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివసేన పార్టీ మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లలకగానే పండగ కాదు.. తీర్మానం చేయగానే.



శేరిలింగంపల్లి (మార్చ్ 07)పల్నాడు జ్యోతి ఏపీతో పోలిస్తే తెలంగాణ రాజకీయాలలో కుల ప్రభావం తక్కువే. కానీ ఏపీలో రాజకీయ పార్టీలు కులాలను ఉపయోగించుకొని ఏవిదంగా ప్రయోజనం పొందుతున్నాయో గమనించిన కేసీఆర్, తెలంగాణలో కూడా కులాలవారీగా పథకాలు, ప్రయోజనాలు అందిస్తూ కుల రాజకీయాలకు పునాది వేశారు. తర్వాత వచ్చిన రేవంత్ రెడ్డి కూడా కుల గణన సర్వే చేయించి, ఎస్సీ, ఎస్టీ, బీసీలతో గేమ్ మొదలుపెట్టారు. అయితే ఆ ప్రయత్నం బెడిసి కొట్టడంతో తాజాగా బీసీ రిజర్వేషన్ అంశం తెరపైకి తెచ్చారు.విద్య, ఉద్యోగాలలో బీసీలకు రిజర్వేషన్స్ 42 శాతం పెంచేందుకు ముసాయిదా బిల్లుని మంత్రివర్గ సమావేశం ఆమోదించారు. త్వరలో దానిని శాసనసభలో ప్రవేశపెట్టి తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని కాంగ్రెస్ మంత్రులు చెప్పారు.గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్స్ అంటూ ఇలాగే శాసనసభలో తీర్మానం చేసి ఢిల్లీకి పోస్టు డబ్బాలో పడేశారు.ఆ ముసాయిదా బిల్లు రూపొందిస్తున్నప్పుడే దానిని కేంద్రం ఆమోదించదని కేసీఆర్కి బాగా తెలుసు. కానీ దాని కోసం శాసనసభలో తీర్మానం చేసి పోస్టు బాక్సులో పడేసి ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని నమ్మించి వారి ఓట్లు దండుకునే ప్రయత్నం చేశారు.తర్వాత బీసీలని ప్రసన్నం చేసుకుని వారి ఓట్లు దండుకునేందుకు వారికి రిజర్వేషన్స్ 37 శాతం పెంచుతూ శాసనసభలో మరో తీర్మానం చేసి పోస్టు బాక్సులో వేసి చేతులు దులుపుకున్నారు. షరా మామూలుగా దానిని చూపించి బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని నమ్మించి వారి ఓట్లు దండుకునే ప్రయత్నం చేశారు.నేటికీ ఆ తీర్మానం అక్కడే పడుంది. దానికి మోక్షం కలిగే అవకాశం కూడా లేదు. ఎందువల్ల అంటే అన్ని వర్గాలు, అన్ని రకాల రిజర్వేషన్స్ కలిపి 50 శాతానికి మించకూడదని రాజ్యాంగం చెపుతోంది కనుక!ఆ 50 శాతం దాటకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలంటే మిగిలిన వర్గాలకు తగ్గించాలి. లేదా రాజ్యాంగ సవరణ చేసి ఆ 50 శాతం పరిమితిని ఇంకా పెంచడమో లేదా పూర్తిగా తొలగించేయవలసి ఉంటుంది. ఈ రెండు సాధ్యం కావని అర్దమవుతూనే ఉంది. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కేటాయిస్తూ ముసాయిదా బిల్లు ఆమోదించేసింది. బీసీ రిజర్వేషన్స్ 37 శాతం పెంచుతూ గతంలో పంపిన ప్రతిపాదనని కేంద్రం అప్పుడే చెత్తబుట్టలో పడేసింది. ఇప్పుడు దానిని వెనక్కు తీసుకొని 42 శాతం తీర్మానం చేసి పంపుతామని కాంగ్రెస్ మంత్రులు చెపుతుండటాన్ని ఏమనుకోవాలి? రేపు శాసనసభలో బీసీల రిజర్వేషన్స్ 42 శాతమని తీర్మానం చేసి, దానిని పోస్టు బాక్సులో వేస్తారు. ఆ తర్వాత కథ అందరికీ తెలిసిందే.

# మహిళా దినోత్సవంపై కలెక్టర్ సమీక్ష




రాజమహేంద్రవరం.పలనాడు జ్యోతి:అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై క్షేత్ర స్థాయి అధికారులతో స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.డిఆర్డిఎ, మెప్మా ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామిక వేత్తలతో విజయగాథలు, ఆర్థిక చేకూర్పు కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణ, భద్రతా ప్రమాణాలు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం వంటి వాటితో సహా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. నియోజకవర్గ, మండల కేంద్రంలో వేడుకలు స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలు ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్లడం ముఖ్యం అన్నారు. ఈ వేడుకల్లో ప్రతిభ కనబరిచిన, ఉత్తమ మహిళలను ఆయా వేడుకలు నిర్వహించే వేదికలపై సన్మానించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయ కుమారి, డిఆర్డిఎ పీడ ఎన్విఎస్ మూర్తి పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో జరిగిన అన్యాయాలపై శాసనమండలిలో నిలదీసిన చంద్రశేఖర్ రెడ్డి..



నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి  శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా దిక్కు తోచని స్థితిలో కూటమి ప్రభుత్వ మంత్రులు బడ్జెట్ లో ఉద్యోగులకు,పేద ప్రజలకు ఎలాంటి భరోసా దక్కలేదనిలి ..ఏపీ శాసనమండలిలో కూటమి ప్రభుత్వంపై నిప్పులు చేరిగిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నేడు ఏపీ శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ లిపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో .. అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున కూటమి నేతలు హామీలు గుప్పించారని.. అయితే ఈ రోజు బడ్జెట్ లో ఉద్యోగులకు ఎలాంటి నిధుల కేటాయింపులు జరపకుండా వారిని ప్రభుత్వం నిలువునా దగా చేసిందన్నారు. ఉద్యోగులకు ఇస్తామన్న ఐ ఆర్. డి ఏ అమలు చేయడంలో జాప్యం ఎందుకని.పి ఆర్ సి అమలు చేసేందుకు.. కమిటీ వేస్తామని చెప్పి ఇప్పటివరకు కమిటీ వేస్తున్నట్లు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడం ఉద్యోగులను మోసం చేయడమేనాన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వైసీపీ ప్రభుత్వం.. ఐ ఆర్ , పి ఆర్ సి అమలుచేసి ఉద్యోగులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్ లెక్కల్లో ఉద్యోగులకు సంబంధించిన చెల్లింపుల్లో 8 కోట్ల రూపాయలను తగ్గించి.. చూపించారని ఇది ఎలా సాధ్యమని.. ఉద్యోగులు కూడా దీనిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. డి ఏ , పి ఆర్ సి బకాయిలు, పి ఎఫ్ , ఏ పి జి ఎల్ ఐ బకాయిలను క్లియర్ చేస్తామని.. ఎక్కడ బడ్జెట్ కేటాయింపుల లెక్కల్లో.. ఉద్యోగులకు ఎక్కడ హామీ దక్కలేదన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బడ్జెట్లో మార్పులు చేసి ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు దిశగా చర్యలు చేపట్టాలని కోరారు అలాగే 2004 సెప్టెంబర్ ఒకటికి ముందు ఏపీలో 11 వేల మంది ఉద్యోగుల నియామకం జరిగిందని వారందరికీ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం..సి పి ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పెన్షన్స్ స్కీమ్ అమలు చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు 90% శాతం ప్రక్రియ పూర్తయిన 7 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను.. ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని కోరారు.. వారిని రెగ్యులరైజ్ చేసినప్పటికీ ప్రభుత్వం మీద ఎలాంటి ఆర్థిక భారం పడదని.. గత ప్రభుత్వంలో వారి వేతనాలను కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి గణనీయంగా పెంచారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను పట్టించుకోని వారిని.. రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలకు సంబంధించి.. ఆరు క్వార్టర్స్ బకాయిలు చెల్లించాల్సి ఉందని.. వాటిని తక్షణమే చెల్లించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వ చర్యలు మూలంగా వాలంటీర్లు అందరూ రోడ్డున పడ్డారని.. వారందరికీ నిరుద్యోగ భృతి అందించడం.. లేదా వారికి ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డ నిధి ఇస్తామని అటు మహిళలను కూడా ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసరా చేయూత పథకాలతో.. మహిళలను ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేసి.. మహిళలను ఆదుకోవాలని కోరారు. 2023-24 ఏడాదిలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేసి కూడా..కేవలం 73 వేల కోట్ల రూపాయలు మాత్రమే అప్పులు చేస్తే..2024-25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి పథకాలు అమలు చేయకుండా 98 వేల కోట్ల రూపాయల అప్పులు చేసిందని ఆరోపించారు.అలాగే 2025-26 కు 1 లక్ష 4 వేల కోట్ల రూపాయల అప్పును బడ్జెట్లో చూపడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎండాకాలం తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు: ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ .





క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 7. ఎండాకాలం తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు మరియు సేజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు శుక్రవారం పల్నాడు జిల్లా కోసూరు మండలం గుడిపాడు గ్రామం లోని ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ఎండలు తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని, గొడుగు వాడితే మంచిదన్నారు. మజ్జిగ, కొబ్బరి నీళ్లు అధికంగా తీసుకోవడం మొదలు పెట్టాలన్నారు.తేలికపాటి ఆహారం తీసుకోవాలి అన్నారు .మసాలా ఆహారానికి దూరంగా ఉండాలని తరచు మంచినీళ్లు త్రాగటం చేయాలని పేర్కొన్నారు.ఉప్పు కలిపిన మజ్జిగ/చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ నీరు/ ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం త్రాగవచ్చు అన్నారు. వడదెబ్బకు గురైన వారిని చల్లని నీటితో ముంచిన తడిగుడ్డతో శరీరం అంతా తుడుస్తూ ఉండాలి. శరీర ఉష్ణోగ్రత నూట ఒక్క డిగ్రీలకు కంటే తక్కువ స్థాయికి వచ్చేవరకు ఈ విధంగా శరీరాన్ని తుడుస్తూ ఉండాలి. వడదెబ్బకు గురి అయిన వారి ఆరోగ్య పరిస్థితిలో ఆశించిన మార్పు లేనిచో శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు. పని ప్రదేశాలు మధ్య చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.బాగా ఎండల తీవ్రత పెరుగుతున్న సమయంలో పరీక్షల ప్రారంభం కావడంతో పిల్లలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని శాంసన్ తెలిపారు. దోమల వ్యాప్తి, నీటి కాలుష్యం కారణంగా ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో సచివాలయ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని, నీరు కలుషితమైనట్లు గుర్తిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీళ్ళ విరోచనాలు పట్ల ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలన్నారు రోడ్డు నిర్మాణం చేస్తున్న కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఝాన్సీ, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చిల్లకూరు మండలం తూర్పుకనుపూరు గ్రామంలో స్వయంబుగా వెలసియున్న ముత్యాలమ్మ అమ్మవారి జాతర



నెల్లూరు (పలనాడు జ్యోతి ) మార్చి 7 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో స్వయంభుగా వెలసి ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఈనెల 25 నుండి 28 వరకు జరగనున్న సందర్భంగా సబ్ కలెక్టర్ రాఘువేంద్రమీనా ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో శుక్రవారం జాతర ఏర్పాట్లపై డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి గీతకుమారి, ఆలయ అధికారి నవీన్ కుమార్, చిల్లకూరు, కోట తాసిల్దార్లు శ్రీనివాసులు, జయజయరావు,దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎక్సైజ్ శాఖ సిఐ షరీనా, ఆలయాకమిటీ ఛైర్పర్సన్ సిద్దారెడ్డి ఇంద్రశేనారెడ్డి,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు....



మలికిపురం పలనాడు జ్యోతి, మార్చి 7: ప్రతీ ఏటా మార్చి 8 వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మలికిపురం ఆల్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మానవతా మూర్తులు - సామాజిక సేవా సంస్థ బట్టేలంక వారి ఆధ్వర్యంలో మలికిపురం ఎ ఎఫ్ డి టి విద్యాసంస్థల ప్రాంగణంలోని సెమినార్ హాల్లో ఒకరోజు ముందస్తు మహిళా దినోత్సవం ను ఘనంగా జరిపినారు. వివిధ విద్యా సంస్థల విద్యార్థినులు హాజరైన సమావేశంలో సమాజంలో వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పలువురు మహిళలు విద్య, వైద్యం, న్యాయం, పోలీసు, రాజకీయ, సేవా విభాగం, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, పారిశుధ్యం, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజోలు సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలారాణి, ట్రైనీ డిఎస్పీ పి. ప్రదీప్తి, ఎంపిపి సత్యవాణి, జెడ్పీటీసీలు దొండపాటి అన్నపూర్ణ, బళ్ల ప్రసన్న కుమారి, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ అనూష, మాజీ జడ్పీటీసీ భూదేవి, జక్కంపూడి శ్రీదేవి, ఉలిశెట్టి అన్నపూర్ణ, ఆవుపాటి ఉమా నాగ శివ జ్యోతి, మట్టపర్తి లక్ష్మి, ఉషా మోడల్ స్కూల్ కరస్పాండెంట్ మాధురి లతో రాజకీయ పార్టీల మహిళా నాయకురాళ్ళు, విద్యా సంస్థల మహిళా యజమానులు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయినిలు, పలు గ్రామాల సర్పంచ్లు, ఎమ్పీటిసిలు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, పారిశుధ్య కార్మికురాళ్ళు ఇలా ఒకరేమిటి సమాజంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న సుమారు 50 మంది పాల్గొని మహిళా దినోత్సవ ప్రాధాన్యత వివరిస్తూ, తమ జీవితానుభవాలతో విద్యార్థినులకు మార్గదర్శనం చేశారు. ఈ వేస్ట్ రీసైక్లింగ్ పై ప్రాజెక్టు తయారు చేసి న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రశంసలు పొందిన వివేకానంద స్కూలు చిన్నారులు సాధిక, రోజలిన్ లు పాల్గొని, తమ తోటి విద్యార్థినిల్లో ఉత్సాహం నింపారు. హాజరైన అతిధులందరికీ విద్యార్థి సంఘం అధ్యక్షులు పోలిశెట్టి గణేష్, మానవతా మూర్తులు సంస్థ అధ్యక్షుడు బోనం రాజు, వివేకానంద ప్రసాద్, పాటబల్ల సూరిబాబుల ఆధ్వర్యంలో పూలదండ, శాలువా, మెమెంటో, స్వీట్ బాక్స తో ఘనంగా సన్మానించారు. మహిళా సోదరీమణులంతా ఆత్మీయ కృతజ్ఞతలు తెలియజేసారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిణి




అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 7 :మహిళ అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ నాయకురాలు సుభాషిని తెలిపారు, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు.ఒక కుటుంబంలో మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబమే కాకుండా సమాజం కూడా ఎంతో అభివృద్ధి చెందుతుంది , కేంద్రం లోన్ను రాష్ట్రంలోనూ కూడా 2004 నుంచి 2014 వరకు కాంగ్రెన్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ , అప్పటి యూపీఎ చైర్ పర్సన్ సోనియా గాంధీ మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని పంచాయితీ సర్పంచులు, జడ్పీటీసీలు ఎంపీటీసీలు కౌన్సిలర్లు మేయర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్ లు ఇవన్నీ స్థానిక సంస్థలకు సంబంధించిన పదవులలో పోటీ చేయడానికి మహిళలకు 50? అవకాశం కల్పించిన ఘనత సోనియా గాంధీ దే అని తెలిపారు. , కేంద్రంలో మూడు పర్యాయాలు అధికారం చేలా ఇస్తున్న బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంటులో మహిళా బిల్లును ప్రవేశపెట్టి చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించి మహిళా హక్కుల ను గౌరవించాలని పేర్కొన్నారు. మహిళలపై రోజు రోజుకూ జరుగుతున్న అత్యాచారాలు అవమానాలు మానభంగాలనుండి మహిళలకు పూర్తి రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని , అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్,అయితా బత్తుల సుభాషిణి ఒక ప్రకటనలో తెలిపారు . కర్ణాటక తెలంగాణ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి ఆర్ టి సి బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీ దే అని పేర్కొన్నారు.

## దొడ్లేరు లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా..



క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 7. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకలో మహిళలు తో కేక్ కట్టింగ్ చేసి మహిళలు అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి చెందాలని దొడ్లేరు బ్యాంక్ చీఫ్ మేనేజర్ బాణవత్ శివ శంకర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమం లో బ్యాంక్ సీనియర్ మేనేజర్ కోటేశ్వరరావు, టిడిపి పార్టీ నాయకుడు మొగల్ జాన్,బ్యాంక్ సిబ్బంది మరియు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి : ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి



శేరిలింగంపల్లి (మార్చ్ 07)పల్నాడు జ్యోతి మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగినప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని ప్రపంచ ప్రఖ్యాతి మోటివేషనల్ స్పీకర్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి అన్నారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం, తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్ వి ఫౌండేషన్ సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదిగిన , ఉత్తమ ఉపాధ్యాయురాలు మేచినేని సుభాషిని కి చందానగర్ ,హుడా కాలనీలో ఆదర్శ మహిళ అవార్డును ప్రధానం చేశారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సత్కార సభకు హాముఖ్య అతిథిగా హాజరైన ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ హాడాక్టర్ ఆలపాటి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని అందుకు ఆత్మస్థైర్యమే ఆయుధం కావాలని ఆయన అన్నారు. జీవితంలో పెను సవాళ్ళను ఎదుర్కొంటూ విజయం సాధించిన హావ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ,సినీ గాయకుడు హారవి వర్మ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం అంత సులువైన పని కాదని అందుకు ఆత్మవిశ్వాసం, ధైర్యం, అంకితభావం అవసరమన్నారు. అన్నీ ఉన్నా జీవితంలో ఏమి సాధించలేని మహిళలు ఎందరో ఉన్నారని వారందరికీ. భిన్నంగా సుభాషిణి హాఏడుపదుల ఏళ్ళు నిండినా ఎందరికో ఉపాది కల్పించటం అభినందనీయమన్నారు..ఈ కార్యక్రమంలో భాగంగా.. ఉపాధ్యాయురాలు, ప్రముఖ పారిశ్రామికవేత్త, హామేచినేని సుభాషిణికి శేరిలింగంపల్లి రచయితల సంఘం, తెలుగు వెలుగు సాహిత్య వేదిక,ఎస్ వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాఆదర్శ మహిళ అవార్డు ను డాక్టర్ ఆలపాటి, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు, మ్యూజిక్ డైరెక్టర్ రవి వర్మ చేతుల మీదుగా ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో సుప్రసిద్ధ హాకవులు వసీరా.. పత్తిపాక సురేందర్, శేరిలింగంపల్లి రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా, కార్యవర్గ సభ్యురాలు సుమ చంద్ర, వనజ ప్రియ, కుటుంబ సభ్యులు వేణు, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవంపై అవగాహనా కార్యక్రమాలు



పలనాడు జ్యోతి: అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలుచోట్ల ర్యాలీలు , అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. కొత్తపేట:విద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని కొత్తపేట ఎస్ఐ జి.సురేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఐ పిలుపుమేరకు మహిళలకు ఆత్మరక్షణకై అవగాహన కార్యక్రమం స్థానిక భాష్యం స్కూల్ నందు జరిగినది. కార్యక్రమంలో ఆయన పాల్గొని పాల్గొన్నారు. విద్యార్థినులు చిన్నతనం నుండి విద్య తో పాటు ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని అన్నారు.ముఖ్యంగా మహిళలు మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిలో శిక్షణ తీసుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ లో మార్షల్ హార్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు వారి ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ యం. లోకేశ్వరరావు, చాంప్స్ ప్రిన్సిపల్ ఎన్.రమాజ్యోతి, కోచ్ జి. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు కొత్తపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుగును నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. దశాబ్దాలుగా సేవలందిస్తున్న మహిళా ఉద్యోగునిలను సత్కరిస్తారన్నారు. కార్యక్రమానికి తెలుగు మహిళలందరూ హాజరు కావలసిందిగా కోరారు. ఆలమూరు: నేటి సమాజంలో జాతి నిర్మాణం, సమగ్రత, సామరస్యత, శాంతి పెంపొందించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వారే వెలుగు రేఖలని ప్రముఖ న్యాయవాది, వెన్నెల సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేమగిరి నరసింహమూర్తి అన్నారు. ములస్థానం జడ్పి ఉన్నత పాఠశాలలో ఆయన ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా స్వావలంబన సదస్సు సర్పంచ్ లంక వరప్రసాదరావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు భావిశెట్టి తాతాజీ, వార్డ్ మెంబర్ తోట నాగేశ్వరరావు, హెచ్ఎం జి.సీతారామ శర్మ, కార్యదర్శి సిహెచ్.వీరమాత, ఎంఎల్ హెచ్పి సిహెచ్.ఒ.హెలెన్, యానిమేటర్స్ సువర్ణ, వనజ, చంద్రకళ, అంగన్వాడీ విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అమలాపురం: సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలమని జెసి టి.నిషాంతి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి నల్ల వంతెన సెంటర్ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సంబరాలతో ఘనంగాగా నిర్వహించిన ర్యాలీనీ ఆమె స్థానిక కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేసున్నారన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి, డిఆర్డిఎ మెప్మా సిబ్బంది, పాల్గొన్నారు.

## వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి (మార్చ్ 07)పల్నాడు జ్యోతి డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ఎన్డిపి అండర్ హెచ్ సిటీలో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని అన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతావాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కాంట్రాక్టర్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పలనాడు జ్యోతి
RNI No. APTEL/2023/86199
తెలుగు దినపత్రిక
శనివారం.08.03.2025

# సంపాదకీయం

## కాలుష్యరహిత నగరంగా ఢిల్లీ

ఢిల్లీ శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. కొత్త పార్టీ అధికారంలోకి వచ్చింది.. ప్రజాస్వామ్య నర్తన మహత్యమిది. అయితే ఈ సారి పాలక పక్షం మారిపోవడంలో ఒక కీలక వ్యత్యాసమున్నది. అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేశారు అన్న ప్రశ్నకు సమాధానంగా పలు అపరిష్కృత సమస్యలను ఓటర్లు ప్రస్తావించారు.. అవన్నీ ఢిల్లీ ప్రజలను ఎడతెగకుండా వేధిస్తున్నవే. అయినప్పటికీ అధికార పార్టీ వాటిని పరిష్కరించేందుకు సరైన ప్రాధాన్య మివ్వలేదు. ఏమిటా సమస్యలు? ఢిల్లీ నగరంలో 22 కిలోమీటర్ల పొడవునా ప్రవహిస్తున్న యమునా నది కాలుష్య కూపంగా మారిపోవడం అన్ని సమస్యలలోకి అగ్రగణ్యమైనది. ఆరోగ్యకరమైన శ్వాసను నిరోధిస్తున్న వాయుకాలుష్యం, వీధుల్లో పేరుకుపోతున్న చెత్త కుప్పలు మొదలైనవి కూడా ఢిల్లీవాలాలను పీడిస్తున్న సమస్యలు. ఇటువంటి పర్యావరణ సమస్యలను రాజకీయ పక్షాలు తమ ఎన్నికల ప్రణాళికలలో తప్పక ప్రస్తావించేవి, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చేవి. అయితే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఢిల్లీ వాసులు ఆ సమస్యల గురించి గొంతెత్తి చెప్పారు, ఎప్పుడు పరిష్కరిస్తారని రాజకీయ పార్టీలను, వాటి అభ్యర్థులను నిలదీశారు. ప్రజల ఈ నిక్కచ్చి వైఖరి పరిస్థితులలో మార్పుకు తప్పకుండా దారితీయగలదనే ఆశాభావం కలిగిస్తోంది.

యమునా నదిని పరిశుభ్రం చేసి, నిర్మల వాహినిగా మార్చేందుకు పూనుకుంటున్న కొత్త ప్రభుత్వం కొన్ని వాస్తవాలను స్పష్టంగా గుర్తుంచుకోవాలి. మొదటిది అధికారం నుంచి దిగిపోయిన ప్రభుత్వమూ, దానికి ముందున్న ప్రభుత్వమూ యమునా నదిని పరిపూర్ణంగా స్వచ్ఛపరిచేందుకు నిబద్ధతతో శ్రద్ధాసక్తులు చూపాయి. సందేహం లేదు. ఒక మురుగునీటి కాలువగా తయారయిన యమునా నదిలో పూర్వపు స్వచ్ఛతను పునరుద్ధరించేందుకు అన్ని ప్రభుత్వాలూ సంకల్పించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ రెండూ యమునానది ప్రక్షాళనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, ఖర్చు చేశాయి. ఇక్కడ చెప్పవలసినదేమిటంటే ప్రభుత్వాల నిబద్ధత, ఆర్థిక వనరుల లభ్యతకు సంబంధించి ఎటువంటి లోటు లేదు.

ఇక రెండోది యమునా నదిని సంపూర్ణంగా పరిశుభ్రం చేసేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక ఉన్నది. ఎంతయినా అది దేశ రాజధాని గుండా ప్రవహిస్తోంది కదా. అయితే ఈ కార్యాచరణ ప్రణాళిక అమలవుతున్న తీరుతెన్నులను ఉన్నత న్యాయస్థానాలు క్రమబద్ధంగా సమీక్షిస్తున్నాయి. ప్రతినెలా ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం చాలా శ్రద్ధగా ఒక నివేదిక కోర్టుకు సమర్పిస్తోంది. కనుక కొత్తగా అధికారాన్ని చేపట్టిన ప్రభుత్వం యమునా నది ప్రక్షాళనకు అసలేమీ జరగలేదని, ఆ విషయం గురించి పట్టించుకోలేదని ఎట్టి పరిస్థితులలోను భావించకూడదు. ఎన్నికల ప్రచార పర్వంలో మాత్రమే అటువంటి విమర్శలు అభియోగాలు చెల్లుబాటు అవుతాయి. అయితే ఇప్పుడు నిర్ణయాత్మకంగా చర్యలు చేపట్ట వలసి ఉన్నందున అటువంటి వాద ప్రతివాదాలు ఎంతమాత్రం అర్థవంతమైనవి కాబోవు.

నిబద్ధతా పూర్వకమైన లక్ష్య శుద్ధితో, వేల కోట్ల రూపాయాలు ఖర్చు చేసినప్పటికీ యమునా నది పరిస్థితి ఎందుకు మెరుగుపడలేదు? ఈ విషయమై ఇప్పుడు నిశిత, నిష్పాక్షిక చర్చ జరగవలసి ఉన్నది. యమునా నది ఢిల్లీ నగరంలోకి ప్రవేశిస్తున్న పల్లా అనే ప్రదేశంలో యమునా జలాల నాణ్యత సంవత్సరం పొడుగునా అనేకనెలల్లో శ్రేష్ఠంగా ఉంటుందని ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ నెలవారీ నివేదిక స్పష్టంగా పేర్కొంటోంది. అయితే ఢిల్లీలోకి ప్రవేశించి తన 22 కిలోమీటర్ల ప్రస్థానాన్ని ఆరంభించిన తరువాత కొద్ది కిలోమీటర్ల దూరంలోనే యమునా వాహిని కాలుష్యమయమైపోతోంది. ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్ వద్ద నీటి నాణ్యతను తనిఖీ చేసే సమయానికి నదీజలాల్లో ఆక్సిజన్ పూర్తిగా హరించుకుపోతోంది. ఆక్సిజన్ కొరవడడమంటే యమునా జలాలు జీవరహితంగా మారిపోవడమే. దీన్నిబట్టి ఢిల్లీ నగరంలో నది ఒక మృత వాహినిగా అయిపోయిందని చెప్పక తప్పదు. వాస్తవమేమిటంటే కార్యాచరణ పథకం ప్రభావవంతం కావాలంటే దాన్ని పునః రూపొందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. యమునా నది ప్రక్షాళనకు మనం చేయవలసినవి సరిగ్గా చేయడం లేదు. ఇదొక నిష్ఠుర సత్యం. దీన్ని అర్థం చేసుకోవలసిన అవసరమున్నది. ఈ దృష్ట్యా యమునా నది ప్రక్షాళన అజెండా ఎలా ఉండాలి?

తొలుత మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్‌టీడీ) నిర్మించడం పైనే కాకుండా నిలిపివేసి, శుద్ధికి తీసుకువెళ్లే మురుగు పరిమాణంపై కూడా దృష్టి పెట్టాలి. అంటే ఢిల్లీలోని చాలా విస్తృత ప్రాంతాలు భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థలతో అనుసంధానం కాబడలేదనే వాస్తవాన్ని అంగీకరించవలసి ఉన్నది. ప్రస్తుత కార్యచరణ పథకం ఈ అనుసంధాన పనులకు పెద్దగా ప్రాధాన్యమివ్వడంలేదు. ఈ కారణంగానే సెప్టిక్ ట్యాంక్‌ల నిర్వహణకు డి-స్లడ్జింగ్ ట్యాంకర్స్‌పై ఆధారపడడం మినహా ప్రజలకు మరో ప్రత్యామ్నాయం లేకుండా పోయింది. చేపట్టవలసిన కీలక చర్య డి-స్లడ్జింగ్ ట్యాంకర్లు అన్నిటినీ రిజిస్టర్ అయ్యేలా చూడాలి. వాటిలో జీపీఎస్ ఏర్పాటును తప్పనిసరి చేయాలి. ఆ ట్యాంకర్ల కదలికలను పర్యవేక్షించేందుకు ఒక కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేయాలి. సెప్టిక్ ట్యాంక్‌లలోని పంకంను విధిగా శుద్ధి కేంద్రాలకు తీసుకువెళ్లేలా చూడాలి. దీనివల్ల ఉపయోగించిన నీటిని, శుద్ధి చేసిన మలాన్ని పునః ఉపయోగించుకోవడం వీలవుతుంది. ఇక రెండోది శుద్ధిచేసిన వ్యర్థ జలాలను మోరీలలోకి వదలకూడదు. ఎందుకని? అలా చేయడం వల్ల అనుసంధానం కాబడని ప్రదేశాల నుంచి వచ్చిన శుద్ధిచేయబడని వ్యర్థజలాలతో కలిసిపోతాయి. శుద్ధిచేసిన మురికి ద్రవాలు, పదార్థాలను పునః ఉపయోగించాలి. ఢిల్లీ ఎకనామిక్ సర్వే ప్రకారం శుద్ధిచేసిన వ్యర్థ జలాలలో కేవలం 10 శాతాన్ని మాత్రమే తిరిగి ఉపయోగించుకోవడం జరుగుతోంది. చాలా ఎస్‌టీపీలు నది సమీపప్రాంతాలలో ఉండడం లేదు. ఈ కారణంగా శుద్ధిచేసిన వ్యర్థజలాలను శుద్ధి చేయబడని మురుగునీటిని నదికి తీసుకువెళుతున్న మోరీలలోకి వదిలివేయడం జరుగుతోంది. మరి యమునా జలాల నాణ్యత మెరుగ్గా ఉండకపోవడంలో ఆశ్చర్యమేముంది? ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని 22 మోరీల నిర్వహణకు ప్రాధాన్యమిచ్చేలా కార్యాచరణ పథకంలో మార్పులు చేయవలసిన అవసరమున్నది. ప్రతి మోరీ నిర్వహణకు ఒక ప్రత్యేక ప్రణాళికను ఉండేలా ఢిల్లీ ప్రభుత్వం శ్రద్ధ చూపాలి. శుద్ధిచేయబడని మురుగునీరు నదిలోకి పారకుండా నిరోధించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించాలి. శుద్ధిచేసిన వ్యర్థ జలాలను శుద్ధిచేయబడని వ్యర్థ జలాలతో కలవకుండా చూడాలి. ప్రస్తుతం ఢిల్లీ నగరం యమునానది నుంచి నీటిని తీసుకుని మురికి నీటిని తిప్పి పంపిస్తుంది. అలా కాకుండా నీటిని తీసుకుని శుద్ధిచేసిన వ్యర్థజలాలను మాత్రమే తిరిగి నదికి పంపేలా జాగ్రత్త వహించాలి. అప్పుడు మాత్రమే ఢిల్లీలో యమునా నది స్వచ్ఛ వాహినిలా పునర్జీవిస్తుంది.




## సర్వ శక్తులకూ మూలం... ఆమె



'యత్ర నార్యస్తు పూజ్యంతే... రమంతే తత్ర దేవతాః... మహిళలను గౌరవించే చోట దేవతలు నివసిస్తారు' అన్నారు పూర్వులు. మన పురాణాలలో స్త్రీని శక్తిస్వరూపిణిగా వర్ణించారు. ఇంతకీ ఆ శక్తి ఏమిటి? అది ఏ విధమైన శక్తి? దానికి కొలమానం ఏమిటి? అది ఎలా పని చేస్తుంది? ఇలాంటి ప్రశ్నలు ఎన్నిటికో శ్రీమాతాజీ నిర్మలాదేవి వివిధ సందర్భాలలో సమాధానాలు ఇచ్చారు.

"మన ఇతిహాసాలలో శ్రీరాముని శక్తి సీత. శివుడి శక్తి పార్వతి. కృష్ణుడి శక్తి రాధ. ఈ శక్తులు రాక్షస సంహారం కోసమో, యుద్ధం చేయడం కోసమో రణరంగానికి వెళ్ళలేదు. శ్రీరాముడు, కృష్ణుడే యుద్ధం చేశారు. కానీ ఆ శక్తుల ప్రభావం వారితో యుద్ధం చేయించింది. అందుకే... పురుషులది గతి శక్తి అయితే మహిళలది స్థితి శక్తి. బయటనుంచి చూసినప్పుడు ఫ్యాన్ తిరుగుతున్నట్టు కనిపిస్తోంది. కానీ దాన్ని తిప్పుతున్నది దానిలోపల ప్రవహిస్తున్న విద్యుచ్ఛక్తి. అదే విధంగా పురుషులు పనులు చేస్తున్నట్టు కనిపించినా... వారితో ఆ పనులు చేయించేది మాత్రం మహిళల శక్తే. అందుకే స్త్రీని శక్తి స్వరూపిణి అంటారు" అని నిర్మలాదేవి వివరించారు.

ఆ బాధ్యత మహిళలదే...

జీవశాస్త్రం ప్రకారం కణంలో ఉండే శక్తి కేంద్రాన్ని 'మైటోకాండ్రియా' అంటారు. అది మానవులలో ఒక తరం నుంచి మరో తరానికి సంక్రమించేటప్పుడు... తల్లి ద్వారానే లభిస్తుంది. అంటే ప్రతి మానవుడికి శక్తి తల్లి నుంచే సంక్రమిస్తుంది. కాబట్టి సైన్స్ ప్రకారం కూడా శక్తికి మూలం మహిళే. ఈ తల్లులందరికీ మూలమైన తల్లిని హిందూ ధర్మంలో 'ఆదిశక్తి' అని పిలుస్తారు. ఇక్కడ 'శక్తి' అంటే ఏదో ఒక ప్రత్యేకమైన శక్తి అని కాదు.. 'అన్ని శక్తులూ' అని అర్థం. ఇవన్నీ మన సూక్ష్మ శరీరంలోని షట్చక్రాలపై ఉంటాయి. మొత్తం శక్తి కేంద్రం జగదంబగా మన హృదయ చక్రంలో ఉంటుంది. ఇది చాలా ప్రబలమైనది. ఈ శక్తి ఆరాధన ద్వారా... సర్వ దేవతా శక్తులకూ పూజ జరుగుతుంది. ఆ శక్తులు చెడిపోతే మన శరీరంలోని చక్రాలు దెబ్బతింటాయి. మనకు శారీరక, మానసిక, భావోద్వేగ సమస్యలు వస్తాయి. కాబట్టి ఎల్లప్పుడూ ఈ శక్తులను ప్రసన్నంగా ఉంచుకోవాలి. అందుకే దేవీ ప్రసన్నం చేసుకోవాలని అంటూ ఉంటారు. "స్త్రీ శక్తి స్వరూపిణి కాబట్టి ఆమెను గౌరవించడం గృహిణిని గృహలక్ష్మిగా భావించడం చాలా ముఖ్యమైన విషయం. ఎక్కడ మహిళలను ఇబ్బంది పెడితే అక్కడ దేవతలు నివసించరు. మహిళలకు, పురుషులకు మధ్య సమతుల్యత లేనప్పుడు ఇంట్లో ప్రశాంతత కొరవడుతుంది. పిల్లలపై ఆ దుష్ప్రభావం పడుతుంది. చివరకు సమాజం నాశనం అవుతుంది. దీన్ని నివారించే బాధ్యత ప్రధానంగా మహిళలపైనే ఉంది" అని నిర్మలాదేవి స్పష్టం చేశారు. "ప్రస్తుత కాలంలో మహిళల్లో ఆధ్యాత్మిక ఔన్నత్యం తగ్గడం, విలువలు పోగొట్టుకోవడం జరుగుతోంది. పోటీతత్వం, ధనాశ లాంటివి పెరిగాయి. నిరర్ధకమైన విషయాల్లో ఆసక్తి పెరగడం వల్ల ఆధ్యాత్మిక ఉన్నతిపై శ్రద్ధ తగ్గుతోంది. న్యాయబుద్ధి, మంచి నడవడి, జాలి అనేవి స్త్రీలకు సహజమైన గుణాలు. కరుణ ఆమెకు అలంకారం. మహిళలు తమకున్న శక్తిని గుర్తించినట్టయితే ఈ ప్రపంచాన్ని అత్యంత సుందరంగా మార్చగలరు. కొందరు మహిళలు ఈ మార్గంలో చక్కటి ఉన్నతిని సాధించారు. ఒక శక్తిమంతుడైన పురుషుణ్ణి చూసినప్పుడు... అతని వెనుక ఒక స్త్రీ ఉందని మనం వెంటనే గుర్తించవచ్చు. స్త్రీలకు అటువంటి శక్తులు ఉన్నాయి" అనేది నిర్మలాదేవి ఇచ్చిన సందేశం.

రక్షణ కవచం

"మహిళలను భూమాతతో పోలుస్తారు. భూమాత ఎంతో ఒత్తిడిని భరిస్తూ మొత్తం ప్రపంచానికి ఆధారంగా నిలుస్తుంది. మహిళలకు ఈ పృథ్వీ తత్వాన్ని భగవంతుడే ఇచ్చాడు. అయితే మహిళలను దిగజార్చడానికి ప్రతికూల శక్తులు ఎన్నో ఎదురుచూస్తూ ఉంటాయి. అవి మహిళలను ప్రలోభాలకు, ఆకర్షణలకు గురి చేస్తాయి వాటికి లొంగకూడదు. మానవుల ఆధ్యాత్మిక ప్రయాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమైనది. వారిని శక్తి స్వరూపిణులుగా భావించి గౌరవించాలి. దీనివల్ల మనలోని వివిధ చక్రాలు చైతన్యవంతం అవుతాయి" అని నిర్మలాదేవి సోదాహరణంగా వివరించారు. "మహిళ తన సంపూర్ణ శక్తులను వెలికితీసి ఉపయోగించినప్పుడు... ఆమె చాలా శక్తిమంతురాలిగా, భీకరంగా ఉంటుంది. అలా కాకుండా ఎప్పుడూ వాదిస్తూ, కొట్లాడుతూ, విమర్శిస్తూ, చౌకబారుగా ప్రవర్తించినప్పుడు ఆ శక్తులన్నీ వృథా అవుతాయి. ఆమె కావాలనుకుంటే పురుషులకన్నా ఎక్కువగా పని చేయగలదు. అయితే మొదట ఆమె నమ్రతగా, అణకువగా, హుందాతనంతో, చక్కటి అవగాహనతో, వాత్సల్యపూరితంగా ఉండాలి.

తనలోని శక్తులను గౌరవించుకోవాలి, శాంతిని నెలకొల్పడం నేర్చుకోవాలి.



## పేలాలతో రోగాలు ఆగాలి!



'పథ్యాపథ్య' అనే గ్రంథంలో పండిత గణనాథసేన్ అమీబియాసిస్ వ్యాధి తగ్గటానికి 'రాత్రిళ్లు ఎక్కువ సేపు మేల్కోకుండా కమ్మగా నిద్రపోవాలి....

"నిద్రా చ్ఛర్దనలంఘనం చిరభవా యే శాలయష్షష్టికాః మణ్డో లాజకృతో మసూర తువరీ ముద్గ ప్రసూతారసాః"

'పథ్యాపథ్య' అనే గ్రంథంలో పండిత గణనాథసేన్ అమీబియాసిస్ వ్యాధి తగ్గటానికి 'రాత్రిళ్లు ఎక్కువ సేపు మేల్కోకుండా కమ్మగా నిద్రపోవాలి. ఒకపూట భోజనం మానాలి. పాత బియ్యం అన్నమే తినాలి. 'లాజ' అంటే పేలాల్ని విసిరిన పిండికి 14 రెట్లు నీళ్లు పోసి చిక్కపడేదాకా ఉడికించిన గంజిని 'లాజ మండం' అంటారు, ఇది అమీబియాసిస్, పేగుల్లో వచ్చే వ్యాధుల్లో పనిచేస్తుంది. మసూరపప్పు (ఎర్రకందిపప్పు), కందిపప్పు, పెసరపప్పుల్ని వేగించి కాచిన కట్టు మేలు చేస్తుంది...' ఇలా చాలా ఆహార పదార్థాల వివరాలను రాశారు.

తెలుగులో పేలాలు అనేది ధ్వన్యనుకరణ పదం. ధాన్యపు గింజల్ని మంగలంలో వేయిస్తే అవి పేలి, పువ్వుల్లా విచ్చుకొంటాయి. కాబట్టి 'పేలాలు' అన్నారు.

పొరివిళంగాయలు: ఆముక్తమాల్యదలో రాయ లవారు పొరివిళంగాయ లనే ఒక భక్ష్యాన్ని పేర్కొన్నాడు. వరిపేలాల్ని, పెసర పేలాల్ని చెరి సగంగా తీసుకొని పిండి విసిరి బెల్లం పాకం పట్టిన ఉండల్ని పురివిళం గాయలని 11వ శతాబ్దినాటి మానసోల్లాస గ్రంథంలో ఉంది.

ధాన్యం ఎందుకు పేల్తాయి?: 400 డిగ్రీల వేడిమీద ధాన్యపు గింజల్ని వేగించినప్పుడు గింజలో 14% వరకూ ఉండే నీరు ఆవిరై వత్తిడి ఏర్పడి గింజలోపలి పిండిపదార్థం పేలి, పువ్వులా విచ్చుకుని, దాని అసలు పరిమాణా నికన్నా40% వరకూ పెరుగుతుంది.

వరి పేలాలు: తియ్యగా, చలవ చేసేవిగా ఉంటాయి. అతిమూత్రాన్ని ఆపుతాయి. వాంతులు, విరేచనాలు, దప్పిక, శోషల్ని నివారిస్తాయి. రక్తదోషాల్ని పోగొడతాయి. వీటిని విసిరిన పిండిని 'సక్తుపిండి' అంటారు. దీనితో కాచిన జావ బలకరం. చలవ.

మరమరాలు: బొరుగులంటారు. వడ్లను ఉప్పు నీళ్లలో నానించి పేలుస్తారు. తృప్తినిస్తాయి. జీర్ణశక్తినిస్తాయి. బలకరం. శోషనునివారిస్తాయి.

గోధుమ పేలాలు: కొద్దిగా వేడిచేస్తాయి. ఆకల్ని పుట్టిస్తాయి.

మక్కజొన్న పేలాలు: మక్కజొన్నలు బ్రిటిష్ పాలనాకాలంలో అమెరికా నుండి మనకు చేరాయి. రెడ్డిండియన్లు వీటికి బెల్లం పాకం పట్టి ఉండలు చేసుకొంటారు. వీటిలోఫైబర్ ఎక్కువ,కేలరీలు తక్కువ.బి-విటమినూ,ఇతర ప్రొటీన్లూ అధికం.




## నారింజతో ఇలాంటి ప్రయోజనం కూడా ఉందా..



నారింజ తింటే మెదడు సామర్థ్యాలు కూడా మెరుగయ్యే అవకాశాలు ఉన్నాయని హార్వర్డ్ మెడికల్ స్కూల్ శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించారు.

నారింజకు ఉండే ప్రత్యేకమైన సువాసన, రుచి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నారింజతో కలిగే ప్రయోజనాల గురించి కూడా దాదాపు అందరికీ తెలిసిందే. అయితే, నారింజ తినే వాళ్లంల్లో మూడ్ మెరుగవడంతో పాటు జ్ఞాపకశక్తి కూడా పెరిగే అవకాశం ఉందని హార్వర్డ్ మెడికల్ స్కూ శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించారు.

నిమ్మజాతికి చెందిన నారింజ పండుతో డిప్రెషన్ ముప్పు తగ్గుతున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ ప్రయోజనం అరటి, యాపిల్స్ లేని విషయం కూడా చెప్పారు. నారింజలోని విటమిన్ సీ న్యూరాన్లు సరిగ్గా ఎదిగేలా చేస్తుందట. వాటి చుట్టూ ఓ రక్షణ పొర ఏర్పడి సమాచార మార్పిడి వేగంగా జరుగుతుందట. అంతేకాకుండా, మెదడులో కీలకమైన రసాయనాలు ఉత్పత్తిని కూడా నారింజ మెరుగుపరుస్తుంది.

ఇక నారింజలోని ఫ్లేవనాయిడ్స్ అనే పేగుల్లో హితకర బ్యాక్టీరియా పెరిగేలా చేస్తుంది. ఫలితంగా మానసికోల్లాసం పెంచే సెరెటోనిన్, డోపమైన్ వంటి న్యూరోట్రాన్స్‌మిటర్ల విడుదల పెరుగుతుంది. అంతేకాకుండా, నేర్చుకోవడం, గుర్తుపెట్టుకోవడం వంటి మెళకువలకు కారణమయ్యే మెదడులోని హిప్పోకాంపస్ భాగాన్ని కూడా నారింజలోని పోషకాలు క్రియాశీలకం చేస్తాయట. దీంతో, నారింజతో జ్ఞాపకశక్తి పెరిగే అవకాశం ఉందని కూడా శాస్త్రవేత్తలు గుర్తించారు.

అయితే, నిమ్మజాతి పండ్లతో మెదడు ప్రక్రియలు మెరుగవుతాయని చెప్పేందుకు మరింత పరిశోధనలు జరిగాల్సి ఉందని కూడా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. డిప్రెషన్ చికిత్సలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని, ఈ దిశగా నారింజ ప్రయోజనకరంగా మారొచ్చని చెప్పారు. అయితే, పేగుల ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం ముడిపడి ఉందన్న విషయం కూడా తమ పరిశోధనల్లో చాలా వరకూ స్పష్టమైందని పేర్కొన్నారు.

## కాళ్లల్లో ఈ మార్పులు గుండె జబ్బులకు సంకేతం

కాళ్లల్లో కనిపించే కొన్ని మార్పులు గుండె సంబంధిత సమస్యలకు ప్రధాన సంకేతాలని నిపుణులు చెబుతున్నారు. మరి ఈ సంకేతాలు ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం. కాళ్ల నొప్పులంటే ప్రతి సారీ అధిశ్రమ, కండరాలపై ఒత్తిడి కారణంగా వచ్చేవిగా భావించొద్దని నిపుణులు చెబుతున్నారు. నిరంతరం కాళ్ల నొప్పులు వేధిస్తున్నాయంటే అంతర్లీనంగా పెద్ద సమస్య ఉన్నట్టు అనుమానించాలని సూచిస్తున్నారు. కాళ్ల నొప్పులే కదా అని నిర్లక్ష్యం చేస్తే ముందస్తుగా వ్యాధిని గుర్తించే అమూల్యమైన అవకాశాన్ని కోల్పోవాల్సి వస్తుందని చెబుతున్నారు. తరచూ కాళ్లల్లో నొప్పులు, రోజురోజుకూ నొప్పి తీవ్రమవడం వంటివి కాళ్లల్లో రక్తప్రసరణ తగ్గిందనేందుకు ఒక సూచన. ఇది హార్ట్‌ఎటాక్‌కు ముందస్తు సంకేతం కూడా అయ్యుండొచ్చని అనుభవజ్ఞులు చెబుతున్నారు. కాబట్టి కాళ్లల్లో కనిపించే కొన్ని మార్పులను గుర్తించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి. అవేంటో ఈ కథనంలో తెలుసుకుందాం

అకారణంగా కాళ్లల్లో నొప్పులు వస్తున్నాయంటే రక్త ప్రసరణలోపం ఉన్నట్టు భావించాలి. రక్త ప్రసరణకు అంతర్లీనంగా ఏదో అడ్డుపడుతున్నట్టు అనుమానించాలి. ఇలాంటి సమస్యను తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదిస్తే రాబోయే ప్రమాదాన్ని సులువగా నివారించొచ్చు.

నడక లేదా కసరత్తులు చేసే సమయంలో నొప్పి అనిపిస్తే రక్త ప్రసరణకు అడ్డంకులు ఉన్నాయనేందుకు ఒక సంకేతం. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితి తెల్తుతుంది. ఆర్టరీల్లో అడ్డంకులకు ఇదో సూచన అని నిపుణులు చెబుతున్నారు.

కాళ్ల లొప్పులతో పాటు ఛాతిలో నొప్పిగా ఉంటే కరోనరీ ఆర్టరీలో సమస్యగా అనుమానించాలి. ఇలాంటి సందర్భాల్లో హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఎక్కువ.

ఇక కాళ్లల్లో నిత్యం నొప్పి వస్తోందంటే రక్త ప్రసరణలో లోపం ఉన్నట్టే. ఇది గుండె సంబంధిత సమస్యలు, లేదా రక్తనాణాల్లో క్లాట్స్‌కు ఒకానొక సంకేతం. వెంటనే వైద్యులను సంప్రదించడం అత్యవసరం.

అలసటతో పాటు శ్వాస అందకపోవడం, కాళ్ల నొప్పులు వంటివన్నీ గుండె సంబంధిత సమస్యలకు సంకేతం. ఇలాంటి పరిస్థితిని ఎదురైనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించకపోతే గోటితో పోయేదానికి గొడ్డలి వరకూ తెచ్చుకున్నట్టు అవుతుంది.

ఇక గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు క్రమతప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు చెబుతున్నారు




## స్థితప్రజ్ఞుడు ఎవరు?



"స్థితప్రజ్ఞత అంటే ఏమిటి? స్థితప్రజ్ఞుడు ఎలా ఉంటాడు?" అనే అర్జునుడి ప్రశ్నకు, దానికి శ్రీకృష్ణుడు ఇచ్చిన వివరణకు భగవద్గీతలో ఎంతో ప్రాధాన్యత ఉంది. స్థితప్రజ్ఞుడు తన పట్ల తాను సంతృప్తితో ఉంటాడని చెప్పిన కృష్ణుడు... స్థితప్రజ్ఞత కలిగినవారు ఎలా మాట్లాడతారు, కూర్చుంటారు, నడుస్తారు? అనే సందేహంపై స్పందించలేదు.పరిస్థితులను బట్టి అజ్ఞాని, స్థితప్రజ్ఞుడు... ఈ ఇద్దరూ ఒకే మాటలు మాట్లాడవచ్చు, ఒకే రీతిలో కూర్చోవచ్చు, నడవవచ్చు. 'స్వయంతో (తనతో) సంతృప్తి' అనేది పూర్తిగా అంతర్గతంగా జరిగే విషయం. బాహ్య ప్రవర్తన కారణంగా దాన్ని కొలవడానికి అవకాశం లేదు. ఇది స్థితప్రజ్ఞత గురించి మనకున్న అవగాహనను మరింత క్లిష్టతరం చేస్తుంది. మరి ఇది ఎలా తెలుసుకోవాలి?

శ్రీకృష్ణుని జీవితం స్థితప్రజ్ఞత కలిగిన జీవితానికి ఉత్తమమైన ఉదాహరణ. ఆయన పుట్టినప్పుడే తల్లితండ్రుల నుంచి విడిపోయాడు. ఆయనను 'వెన్న దొంగ' అని పిలిచేవారు. ఆయన శృంగారం, నృత్యం, వేణుగానం... ఇవన్నీ ఆయన కథలో ఉన్నాయి. కానీ బృందావనాన్ని విడిచిపెట్టాక శృంగారాన్ని కోరుతూ తిరిగి రాలేదు. అవసరమైనప్పుడు పోరాడాడు. శత్రువులను చంపాడు. కానీ కొన్ని సమయాల్లో యుద్ధానికి దూరంగా ఉన్నాడు. అందుకే ఆయనను 'యుద్ధం నుంచి పారిపోయే వ్యక్తి' అని కూడా అన్నారు. ఆయన ఎన్నో అద్భుతాలు చేశాడు. స్నేహితులకు స్నేహితుడు. తనకు దొంగతనం అంటగట్టినప్పుడు, ఆ తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టడానికి... శమంతకమణి జాడను కనిపెట్టాడు. గీతాజ్ఞానాన్ని ఏ సమయంలో ఇవ్వాలో ఆ సమయంలో అర్జునుడిద్వారా అందించాడు.

గుర్తించాల్సిన విషయం ఏమిటంటే... బయటికి కనిపించే ఆయన జీవితం ఒక క్రమపద్ధతిలో ఉన్నట్టు అనిపించదు. కానీ ఆంతరంగికంగా ఆయన ఎప్పుడూ వర్తమానంలోనే జీవించాడు. అనేక ప్రతికూల పరిస్థితులు, సమస్యలు ఎదురైనప్పటికీ... ఆయన జీవితం నిరంతరం ఉత్సాహంగా, ఆనందమయంగా సాగింది. 'స్వయంతో సంతృప్తి' అంటే క్రియాశూన్యత కాదు. కర్తృత్వ భావన అంటే 'చేసేవాడిని నేనే' అనే భావన లేకుండా, కర్మ ఫలాలను ఆశించకుండా కర్మలు నిర్వహించడం. అంటే... గతం తాలూకు భారాన్ని మోయకుండా, భవిష్యత్తు గురించి ఆశ పెంచుకోకుండా వర్తమానంలో జీవించడం. శ్రీకృష్ణుడు తన జీవితం ద్వారా స్థితప్రజ్ఞుడి ప్రవర్తన ఎలా ఉంటుందో చూపించాడు.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
శనివారం.08.03.2025

# నేతన్నల కోసం టెక్స్‌టైల్ పార్క్ నిర్మించండి

- ఆరోగ్య బీమా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీలను త్వరలో అమలు చేస్తాం.. మంత్రి ప్రకటన.
- చేనేతలకు మిని చేనేత క్లస్టర్ సాధించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ధన్యవాదాలు.
- ముడి సరుకు, మార్కెటింగ్ సదుపాయం కల్పించి చేనేతలను ఆదుకోండి.
- మంగళగిరి తరహా "వీవర్స్‌శాల" ఏర్పాటు చేయండి అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.

కోవూరు (పలనాడు జ్యోతి) మార్చి 7 శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా కోవూరు నియోజకవర్గం ఈరోజు అసెంబ్లీ సమావేశంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సుప్రసిద్ధ పాటూరు జరీ చీరలు తయారయ్యే కోవూరు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవడం భగవత్ సంకల్పం అన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. చేనేత రంగాన్ని బలోపేతం చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యల గురించి శుక్రవారం ఆమె శాసనసభలో ప్రస్తావించారు. గతంలో సంగీత స్వరాలలా వినిపించే మగ్గాల చప్పుళ్ళు గత ప్రభుత్వ నిర్వాకాలతో మోగబోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక నేతన్నలలో మళ్ళీ ఆశలు చిగురించాయని మంత్రి లోకేష్ మంగళగిరిలో చేనేతల సంక్షేమం కోసం చేపట్టిన విన్నూత్న పథకాలు రాష్ట వ్యాప్తంగా విస్తరింప చేయాలని కోరారు. కోవూరు నియోజకవర్గంలోని పాటూరు పరిసర గ్రామాలలో పద్మశాలి, దేవాంగ, కైకాల, తొగట లాంటి 9 ఉప కులాల వారు 40 వేల వరకు వున్నారని చేనేత వృత్తి పై ఆధారపడి జీవనం సాగించే నేతన్నల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో 76 లక్షలతో మంజూరైన మిని క్లస్టర్ లో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను 20 లక్షలు విడుదల అయ్యాయన్నారు. అందుకు సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కు ఆమె ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నేతన్నలను ఆర్థికంగా ఆదుకునే చేనేత సహకార సొసైటీలు రాష్ట వ్యాప్తంగా 45 ఏర్పాటు కాగా కోవూరు నియోజకవర్గంలో 3 వున్నాయని వారికి ముడి సరకు, మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. చేనేత రంగంలో అత్యాధునిక డిజైన్లకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసి కోవూరు ప్రాంతంలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



చేనేత కార్మికుల ప్రయోజనార్థం నిర్మించ తలపెట్టిన చేనేతభవనానికి సంబంధించిన స్థలం ఆక్రమణకు గురై వుందని దాన్ని అక్రమార్కుల చెర నుంచి విడిపించి కోవూరు నియోజకవర్గంలో చేనేత భవనం నిర్మించాలని ఆమె అభ్యర్థించారు. ఆరోగ్య భీమాతో పాటు చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీల పురోగతిపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శాసనసభలో అడిగిన ప్రశ్నకు రాష్ట చేనేత శాఖా మంత్రి సవిత సమాధానమిస్తూ హామీలకు సంబంధించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు. చేనేత కార్మికులకు ఎన్ హెచ్ డి సి ద్వారా సబ్సిడీ రుణాలతో పాటు 50 సంవత్సరాలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సదుపాయం కలిపించినట్టు వివరించారు.

# పశువులకు గాలికుంటువ్యాధి నివారణకు చర్యలు

ఆలమూరు : పలనాడు జ్యోతి: పాడి రైతులు పశువులకు అందించే గాలికుంటువ్యాధి నివారణ చర్యలలో భాగంగా టీకాలు వేయించే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుమ్మిలేరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుభాష్, టిడిపి సీనియర్ నేత చుండ్రు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మోదుకూరులో శుక్రవారం పశుసంవర్ధశాఖ ఏడి ఎల్.అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈ వ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చన్నారు. కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా గ్రామంలో యానిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ కుంచె రమేష్, గోపాల్ మిత్ర నేతల ప్రకాష్ కలిసి రైతులకు అందుబాటులో ఉంటూ అనేక సేవలు అందిస్తున్నారని అభినందించారు. అనంతరం సుమారు 300 పశువులకు ఈ టీకాలను



అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంబాబు, జి.మహేష్, ఎం.ప్రకాష్, డి.మురళి, సత్తిరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయకొండ కేంద్రంగా నడుస్తున్న క్రికెట్ బెట్టింగ్ సామ్రాజ్యం పై కన్నేసిన జిల్లా పోలీస్.

## జాడలేని కింగ్ పిన్ ఆచూకీ.
## బుక్కీలను అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు.
## కింగ్ పిన్ తో పాటు మరో 10 పై కేసునమోదు.
## ఆందోళన లో క్రికెట్ బెట్టింగ్ ముఠా.
## ఐ పి ఎల్ మ్యాచ్ సందర్భంగా పోలీస్ క్షేత్ర స్థాయి నుండి నిఘా.

సింగరాయకొండ (పలనాడు జ్యోతి) మార్చి 7.

ప్రకాశం జిల్లా కోస్తా తీర ప్రాంతంలో, గ్రామీణ యువత బలహీనతలని సొమ్ము చేసుకుంటూ కుటుంబాలను ఛిద్రం చేస్తున్న సింగరాయకొండ క్రికెట్ బెట్టింగ్ సామ్రాజ్యం పై పోలేసుకు కన్నెర్ర చేశారు. బెట్టింగ్ ముఠా వెనుక అధికార, రాజకీయ పార్టీ నేతల ,పోలీస్ అధికారుల అండదండల తో బెట్టింగ్ ముఠా తమ దందాల తో పెద కుటుంబాలు కుదేలవితున్నాయి. కొంత కాలంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ పోలీస్ సర్కిల్ పరిధి లో నమోదయిన ఆత్మహత్య సంఘటనలు భయాందోళన కలిగిస్తున్నాయి. కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం పైడిపాడు గ్రామానికి చెందిన ఒకటుంబం తమ కుటుంబ సభ్యుడు క్రికెట్ బెట్టింగ్ ముఠా కారణంగా కుదేలాయి అప్పుల పాలై పెద్ద మొత్తం లో డబ్బు పోగొట్టుకుని కనపడకుండా పోయినా సంఘటన గురించి జిల్లా ఎస్పీ దామోదర్ దృష్టికి తీసుకుపోయారు.మా కుటుంబం తరహాలో మరే కుటుంబం క్రికెట్ బెట్టింగ్ ముఠా కారణంగా కుదేలు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరడం పోలీస్ లలో కదలిక మొదలయింది. పోలీస్ ల లో వచ్చిన కదలిక పర్యవసానంగా దశాబ్ద కాలంగా సింగరాయకొండ కేంద్రంగా నడుస్తున్న క్రికెట్ బెట్టింగ్ పై జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో ఆయన స్వీయ పర్యవేక్షణలో సింగరాయకొండ, జరుగుమల్లి ఎస్సై లు సిఐ చావా హాజరత్తయ్య ఆధ్వర్యంలో సింగరాయకొండ క్రికెట్ బెట్టింగ్ ముఠా కింగ్ పిన్ మసనం వెంకటరావు అతని అనుచరుల పై నిఘా పెట్టి అందుబాటు ఉన్న పదిమందిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. క్రికెట్ బెట్టింగ్ ముఠా పై నిఘా పెట్టిన పోలీస్ లు మసనం అనుచరులు, చోటా మోటా బుకీల ను తమదైన పద్ధతిలో విచారించి కింగ్ పిన్ ఆచూకీ కోసం వారం రోజుల పైగా విచారించారు. పోలీస్ అదుపులో ఉన్న క్రికెట్ బెట్టింగ్ ముఠా సమాచారం తో వారి వారి మద్దతు దారులైన రాజకీయ నాయకులు పార్టీల సహకారం తో పోలీస్ ఉన్నత అధికారుల పై వత్తిడులు తెచ్చినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. పై స్థాయిలో ఏమీ



జరిగినా సింగరాయకొండ పోలీస్ సర్కిల్ పరిధి లో మాత్రం అధికారులు జిల్లా అధికారుల ఆదేశాలతో సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య ఆధ్వర్యం లో ఎస్సై క్రికెట్ బెట్టింగ్ ముఠా కింగ్ పిన్ మసనం వెంకట్రావు తో పాటు మరో పదిమంది పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గతం లో ఎన్నడూ లేని విధంగా పోలీస్ రికార్డు లో క్రైమ్ నంబర్ 46/2025 తో కేసు నమోదైంది. ఈ కేసు లో మసనం వెంకట్రావు తో పాటు పిగిలి శివ క్రిష్ణ, కిలారి రామకృష్ణ, రావి రామారావు,మసనం వెంకటేశ్వర్లు,మసనం శింగయ్య, కరీం,మస్తాన్, నిస్సార్, సుబ్బారెడ్డి, నక్కా రమేష్ ల పై చేసి చట్టప్రకారం పోలీస్ లు చర్యలు చేపట్టారు. క్రికెట్ బెట్టింగ్ కేసులో ముద్దయులుగా ఉన్న వారు త్వరలో జరగ బోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ఎక్కడా బెట్టింగ్ కి పాలపడకూడదని, దానికి భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ లు హెచ్చరించారు.

చట్ట పరిదిలో ముద్దాయిలను విడిచి పెట్టారు. వీరి తోపాటు ఉన్న మరి కొందరి కోసం పోలీస్ లు చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. ఎక్కడ క్రికెట్ బెట్టింగ్ ముఠా కదలికలు బెట్టింగ్ సమాచారం తెలిస్తే పోలీస్ కి తెలియ జేయ్యాలని పోలీస్ లు పిలుపు ఇచ్చారు.పోలీస్ చర్యలతో క్రికెట్ బెట్టింగ్ ముఠా గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నాయి. ఇంత కాలానికి సింగరాయకొండ పోలీస్ లు క్రికెట్ బెట్టింగ్ కింగ్ పిన్ తోపాటు ఆ ముఠా పై క్రిమినల్ కేసు నమోదు చేయడం పై సర్వత్ర చర్చించుకుంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు త్వరలో రోడ్ మ్యాప్

ఒంగోలు :పలనాడు జ్యోతి: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు త్వరలో రోడ్ మ్యాప్ రూపొందిస్తామని డిసిసి అధ్యక్షులు షేక్ సైదా వెల్లడించారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆమోదం మేరకు జిల్లాలోని వివిధ మండలాలు, పట్టణ పార్టీ అధ్యక్షులను డిసిసి అధ్యక్షులు గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజల ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేయాలని కొత్త మండల, పట్టణ అధ్యక్షులను కోరారు.

# కయాదు సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా?



సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఎక్కడ చూసినా కయాదుకి సంబంధించిన ఫోటోలు, వీడియోలే కనిపిస్తున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. రీసెంట్ గా డ్రాగన్ మూవీతో ఆడియన్స్ ను అలరించిన ఈ అస్సాం బ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో బాగా బిజీ అయిపోయింది. డ్రాగన్ మూవీలో కయాదు అందానికి, చిలిపితనానికి యూత్ మొత్తం ఫిదా అయిపోయారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఎక్కడ చూసినా కయాదుకి సంబంధించిన ఫోటోలు, వీడియోలే కనిపిస్తున్నాయి. తక్కువ టైమ్ లోనే యూత్ మనసుల్ని కొల్లగొట్టి క్రష్ గా మారిన కయాదుకి సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా? రీసెంట్ గా తమిళనాడులోని ఓ ఈవెంట్ లో అమ్మడిని ఈ ప్రశ్న అడగ్గా అమ్మడు చెప్పిన ఆన్సర్ ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. తన సెలబ్రిటీ క్రష్ దళపతి విజయ్ అని, అందులో ఎలాంటి డౌట్ లేదని అమ్మడు తెలిపింది 1600 కోట్లు దళపతి తన క్రష్ అని చెప్పిన కయాదు, విజయ్ సినిమాలన్నింటిలో తనకు తేరి సినిమా అంటే చాలా ఇష్టమని చెప్పింది. అంతేకాదు, అదే ఈవెంట్ లో కయాదు విజయ్ ఫేమస్ సాంగ్ అపిడి పోడే పొడే సాంగ్ కు స్టేజ్ మీద డ్యాన్స్ వేసి అలరించింది. దీంతో విజయ్ ఫ్యాన్స్ ఆ వీడియోను వైరల్ చేస్తున్నారు. డ్రాగన్ మూవీ ప్రమోషన్స్ టైమ్‌లో టాలీవుడ్ లో తనకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అంటే ఇష్టమని చెప్పిన సంగతి తెలిసిందే. ఛావా ముగిల్ పేటె అనే కన్నడ సినిమాతో సినీ ఇండస్ట్రీకి పరిచయమైన కయాదు ఆ తర్వాత మలయాళంలో ఓ మూవీ చేసింది. అల్లూరి సినిమాతో టాలీవుడ్ లోకి ఇప్పటికే ఎంట్రీ ఇచ్చిన కయాదుకి ఆ సినిమా ఫ్లాప్ అవడంతో పెద్దగా గుర్తింపు రాలేదు. ఇప్పుడు డ్రాగన్ హిట్ అవడంతో అమ్మడికి ఒక్కసారిగా క్రేజ్ పెరిగింది. ప్రస్తుతం కయాదు, విశ్వక్ సేన్ సరసన ఫంకీ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే.

# రెండేళ్లు మహేష్ కి వనవాసం తప్పదు!

ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ స్టార్ మహేష్ కూడా బుధవారం ఒడిశాకు చేరుకున్నారు. అనంతరం దేవ్ మాలి పర్వతంపై బస చేసే ప్రాంతానికి వెళ్లారు. ఆయనతో పాటు వెంట మలయాళం హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఉన్నారు. ఈ చిత్రంలో పృధ్వీరాజ్ నటిస్తున్నాడా? లేదా? అని ఇంత వరకూ సందేహాలుండేవి. తాజాగా ఒడిశాలో ఆయన కూడా కనిపించడంతో పృథ్వీ ఎంట్రీ కూడా కన్ఫమ్ అయింది. ఈనెల 28 వరకూ తోలోమాలి, దేవ్ మాలి, మాచ్ ఖండ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన లొకేషన్లలో షూటింగ్ జరుతుంది. తోలోమాలి ప్రాంతంపై ఇప్పటికే చిత్రీకరణ కోసం ప్రత్యేకమైన సెట్లు కూడా వేసారు. మరికొన్ని రోజుల్లో మిగతా



నటీనటులు కూడా స్పాట్ కి చేరుకోనున్నారు. మహేష్ ఇలా అడవుల బాట పట్టడం అన్నది చాలా సంవత్సరాలకు జరుగుతోంది. గతలో సైనికుడు సినిమాలో ఓ యాక్షన్ సన్నివేశం కోసం కొన్ని వారాల పాటు ఓ ఏజెన్సీ కొండ, గుట్టల లోయ ప్రాంతంలో షూటింగ్ చేసారు. మహేష్ అడవులకు వెళ్లడం అదే తొలిసారి. ఆ తర్వాత ఏ సినిమా షూటింగ్ కి అడవుల్లోకి వెళ్లలేదు. మళ్లీ రాజమౌళి కారణంగా అడవుల బాట పట్టాల్సి వచ్చింది. ఈ సారి సినిమా మొదలు నుంచి ముగింపు వరకూ మహేష్ కి వనవాసం తప్పదు. ఎందుకంటే ఈ సినిమా కథ అలాంటింది. ఇదొక అడ్వెంచర్ థ్రిల్లర్ చిత్రం. ఆఫ్రికా అడవుల నేపథ్యంతో కూడిన కథ ఇది. దీనిలో భాగంగా ఆఫ్రికాలోనూ చాలా భాగం షూటింగ్ చేస్తారు. ఇప్పటికే కెన్యా లో కొన్ని లొకేషన్లు ఫైనల్ అయిన సంగతి తెలిసిందే. ఒడిశా షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాకి వెళ్లే అవకాశం ఉంది. అలాగే రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ చేసినా? అందులోనూ అంతా అడవే. అక్కడ ఉన్నఅడవినే కాకుండా...అడవి నేపథ్యంలో భారీ సెట్లు కూడా సినిమా కోసం నిర్మిస్తున్నారు. ఆ రకంగా సినిమా పూర్తయ్యే వరకూ మహేష్ కి వనవాసం తప్పదు.

# భర్తతో విడిపోవడం ఏ స్త్రీకి అయినా బాధాకరం: నిహారిక

నిహారిక కొణిదెల తన భర్త, టెకీ చైతన్య నుంచి బ్రేకప్ అయిన సంగతి తెలిసిందే. విభేదాలతో ఈ జంట విడిపోయింది.

నిహారిక కొణిదెల తన భర్త, టెకీ చైతన్య నుంచి బ్రేకప్ అయిన సంగతి తెలిసిందే. విభేదాలతో ఈ జంట విడిపోయింది. ప్రస్తుతం నిహారిక తన కెరీర్‌పై దృష్టి సారించింది. నిర్మాతగా, నటిగా జోడు గుర్రాల ప్రయాణాన్ని అద్భుతంగా సాగిస్తోంది. తాజా ఇంటర్వ్యూలో విడాకులతో తన కలత గురించి మాట్లాడింది. సెలబ్రిటీ హోదాతో సంబంధం లేకుండా, విడాకులు ఏ స్త్రీకైనా బాధాకరమైన అనుభవం అని నిహారిక అంగీకరించింది. విడాకుల గురించి ఆలోచిస్తూ ఎవరూ పెళ్లి బంధంలోకి ప్రవేశించరు. కానీ కొన్నిసార్లు పరిణామాలు వేరుగా ఉ



ంటాయి. కొన్ని అదుపు తప్పుతాయి. కష్టమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది ని తెలిపింది. జీవితంలో సవాళ్ల నుంచి చాలా నేర్చుకునేందుకు ఆస్కారం ఉంది. నిహారిక బాధాకరమైన ఘటన నుంచి బయటపడి పూర్తిగా సినిమా కెరీర్ పై దృష్టి సారించారు. ఇటీవలకమిటీ కుర్రోళ్ళు సినిమాను నిర్మించింది. తమిళ చిత్రంమద్రాస్కారన్ బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం అందుకోలేదు.వాట్ ది ఫిష్ లో గ్లామరస్ పాత్రతో నిహారిక మెరిపించనుంది.




# దిల్‌రూబా హీరోయిన్.. ఆ గొడవేంటి?



సినిమా ప్రమోషన్లలో ప్రెస్ మీట్స్, ఫోటోషూట్లు సాధారణం. కానీ కొన్నిసార్లు అవి అనూహ్య పరిస్థితులకు దారి తీస్తాయి. సినిమా ప్రమోషన్లలో ప్రెస్ మీట్స్, ఫోటోషూట్లు సాధారణం. కానీ కొన్నిసార్లు అవి అనూహ్య పరిస్థితులకు దారి తీస్తాయి. తాజాగా కిరణ్ అబ్బవరం, రుక్సర్ ధిల్లాన్ నటించిన దిల్‌రూబా మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ అలాంటి పరిస్థితే నెలకొంది. ఈ ఈవెంట్‌లో హీరోహీరోయిన్లు, ఇతర తారాగణం పాల్గొనగా, మీడియా ఫోటోగ్రాఫర్స్, హీరోయిన్ రుక్సర్ ధిల్లాన్ మధ్య చోటుచేసుకున్న సంఘటన ఇప్పుడు చర్చనీయాంశమైంది. మీడియా ఫోటోగ్రాఫర్లు ఆమెను ప్రత్యేకంగా కూర్చొని పోజ్ ఇవ్వమని కోరగా, ఆమె అసౌకర్యంగా ఫీలవుతూ కొంత అసహనంగా స్పందించిందట. సాధారణంగా సినిమా ప్రమోషన్ కోసం నటీనటులు ఫోటోషూట్లను సహజంగానే తీసుకుంటారు. కానీ ఈ ఈవెంట్‌లో రుక్సర్ ధిల్లాన్ ఫోటోగ్రాఫర్స్‌కు అనుకోని షాక్ ఇచ్చినట్టు కనిపిస్తోంది. ఆమె ఫోటోలు క్లిక్ చేయడంపై అసంతృప్తిగా స్పందించడంతో, అక్కడున్న మీడియా వ్యక్తులు కూడా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నిజానికి ఇలాంటి సంఘటనలు తరచుగా జరగవు. కానీ ఈసారి మీడియా ఫోటోగ్రాఫర్స్‌తో హీరోయిన్ మూడ్ కుదురుకోవడం లేదని స్పష్టంగా కనిపించింది. ఆమె అభ్యంతరం వ్యక్తం చేయడం మాత్రమే కాకుండా, మహిళలు ఇలాంటి అసౌకర్యానికి లోనైతే ఎలా ఉంటుందనే ప్రశ్నను కూడా ప్రెస్ మీట్‌లో లేవనెత్తడం చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో మరో కోణం కూడా తెరపైకి వచ్చింది.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)